ప్రజాశక్తి
శుక్రవారం 25 ఆగస్టు 2023 5 అనంతపురం

రీసర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి

కలెక్టర్ ఎం.గౌతమి

వీడియో కాన్ఫిరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

జిల్లాలో రీ సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఎం.గౌతమి అధికారులకు సూచించారు. విజయవాడ సిసిఎల్ఎ కార్యాలయం నుంచి వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం, రీసర్వే ప్రక్రియ, ఇతర అంశాలపై కలెక్టర్‌లు, జాయింట్ కలెక్టర్లతో సిసిఎల్ఎ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.సాయిప్రసాద్ బుధవారం ఉదయం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతపురం నగరంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, ఇన్‌ఛార్జి డిఆర్‌ఓ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జి.శ్రీనివాసులు, సర్వే ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ రూప్లానాయక్ పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం కింద రీసర్వే ప్రక్రియను వేగవంతంగా చేయాలన్నారు. జిల్లాలో మొదటి దశలో 43 గ్రామాల్లో రీసర్వే ప్రక్రియ పూర్తి కాగ, ఆయా గ్రామాల్లో పాసు పుస్తకాలు పంపిణీ జరిగిందన్నారు. స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియ కూడా పూర్తి అయ్యిందన్నారు. రెండవ దశలో 57 గ్రామాల్లో రీ సర్వే ప్రక్రియను చేపట్టినట్లు చెప్పారు. ఆయా గ్రామాల్లో రీసర్వే పనులు వేగంగా చేపట్టాలన్నారు. నిర్దేశిత గడువులోగా రీసర్వే కింద అన్ని రకాల ప్రక్రియలను పూర్తి చేయాలని ఆదేశించారు.

'పురం'లో ఫ్యాన్ రిపేరీ అయ్యేనా..?

హిందూపురంలో అధికార వైసిపి విభేదాలు వీడటం లేదు. ఇప్పటికీ నేతల మధ్య విభేదాలు కొనసాగుతూనే ఉన్నాయి. వీటిని చెక్ పెట్టేందుకని ఇటీవలనే నియోజకవర్గ సమన్వయకర్తను మార్చారు. అయినా ఫలితం ఆశించిన మేరకు కనిపించడం లేదు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగానూ ఇవి స్పష్టంగా కనిపించాయి. ఈ నేపథ్యంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి శుక్రవారం నాడు హిందూపురం పర్యటనకు విచ్చేస్తున్నారు. ఆయన పంచాయితీతోనైనా పురం వైసిపి రాజకీయం దారికొస్తుందా లేదా అన్నది చర్చనీయాంశంగా మారింది.



- సమన్వయకర్త మారినా అదే తీరు
- మంత్రి పెద్దిరెడ్డి పర్యటనకు ప్రాధాన్యత

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గంలో ముందు నుంచి గ్రూపు రాజకీయాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ గ్రూపు రాజకీయాలకు చెక్‌పెట్టేందుకే 2019 అసెంబ్లీ ఎన్నికలకు ముందు నవీన్ నిశ్చల్‌ను కాదని రిటైర్డు అధికారి మహమ్మద్ ఇక్బాల్‌ను పోటీలోకి దింపారు. ఆ ఎన్నికల్లో ఆయన ఓడిపోయారు. ఆ వెంటనే వైసిపి అధిష్టానం ఆయనకు ఎమ్మెల్సీ పదవినిచ్చారు. నియోజకవర్గ సమన్వయకర్తగానూ నియమించారు. అప్పటి నుంచి ఆయన అక్కడే ఉంటూ పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటూ వచ్చారు. అయితే స్థానిక నాయకులకు, ఈయనకు మధ్య పొసగలేదు. విభేదాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ గ్రూపు తగాదాల్లోనే రామకృష్ణారెడ్డి అనే నాయకుడి హత్య జరిగింది. దీంతో విభేదాలు మరింత రచ్చకెక్కాయి. దీనిపై ఇక్బాల్‌పైనే ఆరోపణలు వెళ్లాయి. ఆ తరువాత కూడా అధిష్టానం జోక్యం చేసుకుని సమన్వయం చేసేందుకు ప్రయత్నించింది. అయినా ఫలితం లేకపోవడంతో ఇటీవలనే ఆయన్ను తప్పించారు. దీపికను సమన్వయకర్తగా నియమించారు. ఈమె బిసి సామాజికవర్గానికి చెందినది అయినప్పటికీ భర్త రెడ్డి సామాజికవర్గం. ఈయన ద్వారా పార్టీలో సమన్వయం తీసుకొచ్చేందుకు ప్రయత్నించారు. కాని మార్పు జరిగినా పార్టీ నేతల మధ్య తీరు మారలేదు. మున్సిపల్ ఛైర్మన్‌కు తక్కిన వారికి మధ్య వివాదం కొనసాగుతూనే ఉంది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సమయంలోనూ మున్సిపల్ ఛైర్మన్ కాకుండా నియోజకవర్గ సమన్వయకర్త అయిన దీపికనే జెండాను ఎగురవేశారు. దీంతో మరోమారు నేతల మధ్య విభేదాలు పెరిగాయి. ముందు నుంచి స్థానికంగానున్న నవీన్ నిశ్చల్ తదితరులు కూడా మరో గ్రూపుగా ఉన్నారు. ఈ ముగ్గురి మధ్య విభేదాలున్నాయి. దీనికితోడు స్థానికులు, స్థానికేతుల వివాదం కొనసాగుతోంది. ఇక్కడికి వచ్చే వారందరూ స్థానికేతరులే ఉంటున్నారన్నా ముందు నుంచి అక్కడున్న నేతల్లో అసంతృప్తి ఉంది. ఇప్పుడు వచ్చిన సమన్వయకర్త కూడా ఇదే విధమని భావిస్తున్నారు. ఈ క్రమంలోనే మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నియోజకవర్గంలో పర్యటించనున్నారు. నేతల మధ్య సయోధ్య కుదుర్చేందుకేనని పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. అయితే ఈ సమన్వయం ఏ మేరకు కుదురుతుందా లేక మరింత పెరుగుతుందా అన్నది చూడాల్సి ఉంది. ఈ గ్రూపు విభేదాలు ప్రతిసారి పార్టీని దెబ్బతిస్తున్నాయి. అది తెలుగుదేశం పార్టీకి కలిసివస్తోంది. వచ్చే ఎన్నికల్లోనైనా నేతలంతా సమన్వయంగా ముందుకెళ తారా లేక యథావిధిగా కొనసాగుతాయన్నది చూడాల్సి ఉంది.

పంట పొలాలను కాపాడండి

- విద్యుత్ కోతలు, ఎండుతున్న పంటలపై అఖిలపక్ష సమావేశం నిర్వహించాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

"విద్యుత్ కోతల వల్ల జిల్లా వ్యాప్తంగా పంటలు ఎండిపోతున్నాయి.. ఇలాంటి పరిస్థితుల్లో పంటలు కాపాడి రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉంది. జిల్లా ప్రజాప్రతినిధులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తక్షణ చర్యలపై అఖిలపక్ష పార్టీలతో సమావేశం నిర్వహించాలి" అని సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ డిమాండ్ చేశారు. గురువారం నాడు ఆయన విలేకరులో మాట్లాడుతూ పంటల పరిస్థితి, విద్యుత్ సమస్యలపై అఖిలపక్ష పార్టీలు, రైతు సంఘాల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించాలని కోరారు. 9 గంటలు నాణ్యమైన విద్యుత్ ఇస్తున్నామని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రకటించిన పది రోజులకే 14 మండలాల్లో రైతులు రోడ్లపైకి ఎక్కడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. వర్షాభావంతో మెట్టప్రాంత పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు. విద్యుత్ కోతలతో బోర్లకింద వేసిన పంటలు నష్టపోతున్నా ప్రజా ప్రతినిధులు స్పందించక పోవడం ఏమిటని ప్రశ్నించారు. జిల్లాలో పది మండలాల్లో సిపిఎం బందాలు పర్యటించాయని అన్నిచోట్లా పంటల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. రోజుకు కనీసం తొమ్మిది గంటల విద్యుత్ ఇవ్వాలని, లేకపోతే ఐదు గంటలు పగలు, నాలుగు గంటలు రాత్రి వేళల్లో ఇవ్వాలని రైతులు తమ దష్టికి తెచ్చినట్లు ఆయన తెలిపారు. కావున ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకోవాలని కోరారు.

విద్యుత్ కోతలను నివారించాలి

ఎండిపోతున్న పంటలను కాపాడాలి
సిపిఎం, ఏపి రైతుసంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు

ప్రజాశక్తి-తాడిపత్రి

విద్యుత్ కోతలను నివారించి ఎండిపోతున్న రైతులను కాపాడాలని ఎపి రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని విద్యుత్ శాఖ ఎడి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ కోతలు విధిస్తుండటంతో తాడిపత్రి మండల పరిధిలోని ఎర్రగుంటపల్లి, చిన్నపల్లి, తాతగారిపల్లి, రావి వెంకట్రాంపల్లి పరిధిలో ఉన్న దాదాపు రెండు వేల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయన్నారు. ఆయా గ్రామాల్లో ఖరీఫ్ సీజన్‌లో మొక్కజొన్న, కంది, పత్తి, కొర్ర, ఉద్ది, కరివేపాకు, అరటి పంటలు సాగు చేయగా వర్షం సకాలంలో రాకపోవడంతో చాలామంది రైతులు బోరుబావులు కింద నీటి తడులకు పెట్టుకుంటున్నారన్నారు. అయితే కేవలం 2, 3 గంటలే వ్యవసాయానికి విద్యుత్ సరఫరా చేస్తుండటంతో పంటలు ఎండిపోతున్నాయన్నారు. కరెంటు ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో.. తెలియని పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా 9 గంటలు విద్యుత్ సరఫరా చేయాలని రైతులు ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించకపోవడం దుర్మార్గమని వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణం ప్రభుత్వం ప్రకటించిన విధంగా 9 గంటలు కరెంట్ వ్యవసాయనికి ఇచ్చి ఎండిపోతున్న పంటలను కాపాడాలని, లేనిపక్షంలో రైతులు చేసే ఆందోళనలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా కమిటీ సభ్యులు జి.రాజారామిరెడ్డి, రెడ్డి రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి యుగంధర్, తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి బాబు, రవివెంకపల్లి సర్పంచి మల్లికార్జున, రామకృష్ణయ్య, జెసి శంకర్‌రెడ్డి, నారాయణరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, గోవిందనాయక్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం : తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు పూర్తిగా ఎండిపోతున్నాయని, సిఎం జగన్ జిల్లాలో పర్యటించి ప్రత్యక్షంగా పంటలను పరిశీలించి రైతులను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి.మల్లికార్జున డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం పార్టీ నాయకులతో కలిసి పట్టణ సమీపంలో ఎండిపోతున్న వేరుశనగ పంట పొలాలను పరిశీలిం చారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ జిల్లాలో పంటల పరిస్థితులు, రైతుల సమస్యలను తెలుసుకునేందుకు జిల్లా వ్యాప్తంగా పర్యటిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా వర్షాభావ పరిస్థితుల వల్ల జిల్లాలో 21 మండలాల్లో వర్షాభావం నెలకొని పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందన్నారు. ఈ పరిస్థితుల్లో పంటల సాగు కోసం చేసిన అప్పులు తీర్చే మార్గం లేక ఇప్ప టికే జిల్లాలో పలువురు రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని తెలిపారు. కావున రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పంట వేసి నష్టపోయిన వారికి ఎకరాకు రూ. 50వేలు, పంట సాగు చేయని రైతులకు ఎకరాకు రూ. 30వేలు నష్ట పరిహారం అందించా లని, అలాగే వ్యవసాయ పనులు కోల్పోతున్న కూలీలకు ఉపాధి చట్టం కింద అదనంగా మరో వంద రోజులు పనులు కల్పించా లని డిమాండ్ చేశారు. ఆయా డిమాండ్ల సాధనకు సెప్టెంబర్ 1వ తేదీ జిల్లా వ్యాప్తంగా రైతు భరోసా కేంద్రాల వద్ద ధర్నా కార్యక్రమాలు, 4న తహశీల్దార్ కార్యాలయాల వద్ద సిపిఎం ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మని, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఆత్మకూరు : అప్రకటిత విద్యుత్ కోతలను ఆపాలని మండలంలోని పలువురు రైతులు గురువారం మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ కోతలను నివారించాలని, నాణ్యమైన 9 గంటల వ్యవసాయ విద్యుత్‌ను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ కోత కారణంగా బోర్ల కింద పంటలు ఎండిపోతున్నాయన్నారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి విద్యుత్‌కోతలను నివారించడంతోపాటు నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.


తాడిపత్రి విద్యుత్ శాఖ ఎడి కార్యాలయం ముందు ఆందోళన చేస్తున్న రైతుసంఘం నాయకులు

రాయదుర్గం పరిసరాల్లో వేరుశనగ పంట పొలాలను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

హంద్రీనీవాతో సాగునీరిస్తేనే ప్రయోజనం

- చెరువులు ఒక్కటే నింపితే ఉపయోగం లేదు
- రైతుల ఇబ్బందులపై పాలకులు స్పందించాలి
- సాగునీటి కోసం 30 నుంచి నిరసనలు
- సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్

ఆర్డీవోకు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-గుంతకల్లు రూరల్

హంద్రీనీవా ద్వారా చెరువులు ఒక్కటే నింపితే ప్రయోజనం లేదని, దాని ద్వారా సాగునీరు ఇస్తేనే రైతులకు ప్రయోజనం చేకూరుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ తెలిపారు. గత రెండు రోజులుగా వజ్రకరూరు మండలం రాగులపాడు లిఫ్ట్ ఇరిగేషన్ నుంచి పిల్లకాలువలు ఏర్పాటు చేసి సాగునీటిని అందించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర గురువారం ముగిసింది. ముగింపు సందర్భంగా గుంతకల్లు ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాంభూపాల్ మాట్లాడుతూ హంద్రీనీవా చెరువులు నింపడానికి మాత్రమే కాదని, ఆ నీరు పొలాల్లోకి పారినప్పుడే రైతులకు ప్రయోజనం ఉంటుందన్నారు. కాలువల మరమ్మతులకు ప్రభుత్వం నుంచి నిధులు మంజూరైనప్పటికీ పిల్ల కాలువలు ఏర్పాటు చేయకపోవడం చూస్తుంటే రైతులపై పాలకులకు ఏపాటి చిత్తశుద్ధి ఉందో అర్థం చేసుకోవచ్చని చెప్పారు. వర్షాభావ పరిస్థితులు నెలకొన్నప్పుడు పంటలు చేతికందక పెట్టుబడులు కూడా రాక రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని చెప్పారు. ఈ భారాన్ని భరించలేక అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారిక లెక్కల ప్రకారం ఈ సంవత్సరం 206 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారంటే రైతుల పరిస్థితి ఎంతదయనీయంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. భూగర్భ జలాలు తగ్గి బోరుబావులు కూడా ఎండిపోతున్నాయన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో గ్రామాలను అనుకుని పారుతున్న హంద్రీనీవా జలాలను కేవలం చెరువులను నింపడానికే కాకుండా పొలాలకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. 2007 సంవత్సరంలో మల్లెల నుంచి ప్రారంభించిన లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా అనంతపురం వరకు నీరు తీసుకురావడానికి ఆయన విద్యుత్ ఖర్చు రూ.22 వేల కోట్లు అన్నారు. ఇంత ఖర్చు చేసినా ఒక్క ఎకరాకు కూడా సాగునీరు ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. రాగులపాడు లిఫ్ట్ ఇరిగేషన్ నుంచి ఉరవకొండ, వజ్రకరూరు, గుంతకల్లు, పామిడి తదితర లోతట్టు ప్రాంతాలకు సాగునీరు ఇస్తే 12వేల ఎకరాలు సస్యశ్యామలం అవుతాయని చెప్పారు. రాగులపాడు వద్ద రెండు కాలువలు ఏర్పాటు చేసి ఒక కాలువ ద్వారా ఉరవకొండ వైపు, రెండవ కాలువ ద్వారా గుంతకల్లు, పామిడి, వజ్రకరూరు మండలాలకు నీరు అందించవచ్చని చెప్పారు. ఈ దిశగా పాలకులు ఎందుకు దృష్టి సారించడం లేదని ప్రశ్నించారు. పాలకులకు ఎన్నికల మీద ఉన్న దష్టిలో పదిశాతం కూడా రైతు సమస్యలపై లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో 21 మండలాల్లో కరువు తాండవిస్తోందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కనీసం నాలుగు గంటలు కూడా నాణ్యమైన విద్యుత్‌ను అందించకుండా రైతులను ఇబ్బందులకు గురిచేయడం మరింత దుర్మార్గం అన్నారు. వ్యవసాయ అనుబంధ కూలీలకు కరువు దష్ట్యా 200 రోజులు పని దినాలు కల్పించాలన్నారు. సాగునీటిపై పాలకుల నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ ఈనెల 30వ తేదీ నుంచి 4వ తేదీ వరకు సిపిఎం ఆధ్వర్యంలో నిరవధిక ఉద్యమానికి శ్రీకారం చుట్టామన్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి హంద్రీనీవా డిస్ట్రిబ్యూటరీ కాలువ మరమ్మతు పనులు పూర్తి చేసి చెరువులకు నీరు ఇవ్వడంతో పాటు పొలాలకు సాగునీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీవో రవీంద్రకు వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నాలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి.శ్రీనివాసులు, డి.శ్రీనివాసులు, దాసరి శ్రీనివాసులు, పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్, సిఐటియు పట్టణ కార్యదర్శి సాకే నాగరాజు, మండల కార్యదర్శి సి.రమేష్, సిఐటియు పట్టణ అధ్యక్షుడు బి.తిమ్మప్ప, వజ్రకరూరు మండల కార్యదర్శి విరుపాక్షి, ఉరవకొండ కార్యదర్శి రంగారెడ్డి, ఐద్వా నాయకురాలు జ్యోతి, కార్యకర్తలు చంద్ర, ఓబులేష్ పాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్యమే జగన్ లక్ష్యం : మంత్రి

గ్రామ సచివాలయం, ఆర్‌బికె భవనాలను ప్రారంభిస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్

ప్రజాశక్తి-కుందుర్పి

గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం రావాలంటే ఒక సిఎం జగన్‌తోనే సాధ్యమవుతుందని స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి కెవి ఉషశ్రీచరణ్ పేర్కొన్నారు. మండల పరిధిలోని కుందుర్పి, అపిలేపల్లి, మలయనూరు గ్రామాల్లో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలను గురువారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడకుండా జగన్ ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి నూతన భవనాలు నిర్మిస్తుందన్నారు. అలాగే ప్రజల వద్దకే పాలన కార్యక్రమాలు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారు ఖాతాలో జమ చేస్తుందన్నారు. అయితే టిడిపి నాయకులు రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, జరుగుతున్న అభి వృద్ధిని చూసి ఓర్వ లేక ప్రభుత్వంపై బురద జల్లుతున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో ఎంపిడిఓ వెంకటనాయుడు, ఎఓ ఎ.మహేష్, ఎంపిపి కమల నాగరాజు, జడ్పిటిసి రాధాస్వామి, మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, వైస్ ఎంపిపి శ్రీలక్ష్మీ అజయ్‌బాబు, కోఆప్షన్ మెంబర్ ముజీవుల్లా, సచివాలయ మండల కన్వీనర్ రాము, సింగిల్‌విండో ఛైర్మన్ వన్నూరురెడ్డి, పాలాక్షి, సర్పంచులు మారుతీశ్వరి రామ్మూర్తి, హసీనాబి, అతావుల్లా, గోవిందమ్మ, ఓబన్న, ఎంపిటిసిలు గంగమ్మ హనుమంత రాయుడు, తదితరులు పాల్గొన్నారు.

తప్పును ప్రశ్నిస్తే తప్పుడు కేసులా..: 'కాలవ'

మాజీమంత్రి కాలువ శ్రీనివాసులుకు నోటీసు అందజేస్తున్న కానిస్టేబుల్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక ఓట్ల లెక్కింపు రోజు తాము శాంతియుతంగా నిరసన తెలిపితే తమపై అక్రమంగా కేసు బనాయించడం అన్యాయమని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీమంత్రి కాలువ శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు. ఈఏడాది మార్చి 19న ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు పూర్తయి భూమిరెడ్డి రామగోపాలరెడ్డి విజయం సాధించినా, ఎన్నికల అధికారి ఫలితం ప్రకటించకుండా వెళ్లిపోయారన్నారు. నిబంధనల ప్రకారం ఫలితాన్ని ప్రకటించాలని తాము ఆరోజు ఇంజినీరింగ్ కళాశాల ఎదుట ఆందోళన చేశామన్నారు. దీనిపై కేసు నమోదు చేసినట్లు అప్పట్లో పోలీసులు తమకెలాంటి సమాచారం ఇవ్వలేదన్నారు. ఆరోజు ఘటనపై తనను ఎ1 ముద్దాయిగా చేర్చినట్లు తాజాగా 41-ఎ నోటీసు అనంతపురం ఒకటో పట్టణ పోలీసులు ఇచ్చారని తెలిపారు. తనతో పాటు టిడిపి ముఖ్య నాయకులు బి.కె. పార్థసారథి, పరిటాల సునీత, వైకుంఠం ప్రభాకర్‌చౌదరి, పరిటాల శ్రీరామ్, కడప శ్రీనివాసరెడ్డి, రామగోపాలరెడ్డితో పాటు మరికొందరిపై కేసు నమోదు చేశారన్నారు. ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును జగన్ సర్కారు నిరంకుశంగా కాలరాస్తోందని మండిపడ్డారు. ఇలాంటి పోలీసు నిర్బంధాన్ని మునుపెన్నడూ చూడలేదన్నారు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని అడుగడుగునా దెబ్బతిస్తూ, అరాచక పాలన సాగిస్తున్న సీఎం. జగన్ రెడ్డికి ప్రజలు త్వరలోనే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా ప్రజాస్వామ్య పరిరక్షణకు తాము చేసే పోరాటాల్లో రాజీ ఉండదని స్పష్టం చేశారు.

విద్యారంగంలో సమస్యలు పరిష్కరించాలి

ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కమిటీ నాయకులు సి.రమేష్, జిల్లా కార్యదర్శి పరమేష్

సైకిల్ యాత్రలో మాట్లాడుతున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

ప్రజాశక్తి-గుత్తి

విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేంత వరకూ నిరంతరంగా పోరాటాలు కొనసాగిస్తామని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ఓతురు పరమేష్, రాష్ట్ర కమిటీ సభ్యుడు సి.రమేష్ హెచ్చరించారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 23 నుంచి ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో చేపట్టిన విద్యార్థి సంగ్రామ సైకిల్ యాత్ర గురువారం గుత్తికి చేరుకుంది. ఈ సందర్భంగా పట్టణంలోని గాంధీ కూడలిలో యాత్రకు సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు స్వాగతం పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ వసతి గృహాల్లో నాడు-నేడు పథకాన్ని అమలు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న వసతి దీవెన, విద్యా దీవెన, అమ్మఒడి పథకాల నిధులను తక్షణమే విడుదల చేయాలన్నారు. గుత్తిలో ప్రభుత్వ డిగ్రీ, బాలుర జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేయాలన్నారు. సైకిల్ యాత్రలో సమస్యలను గుర్తించి ఈనెల 30న కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేపడుతున్నట్లు చెప్పారు. ఈధర్నాకు పెద్దఎత్తున విద్యార్థులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బి.రామకృష్ణ, పట్టణ కార్యదర్శి వి.నిర్మల, కెవిపిఎస్ మండల కార్యదర్శి యు.మల్లికార్జున, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు శివ, తరిమెల గిరి, సిద్ధప్ప, నరసింహారెడ్డి, సునీత, రజిత, శివ, శివనాయక్, తదితరులు పాల్గొన్నారు.

'జీడిపల్లి'కి చేరిన కృష్ణాజలాలు

బెలుగుప్ప : కృష్ణాజలాలు హంద్రీనీవా కాలువ ద్వారా పరవాళ్లు తొక్కుతూ మండల పరిధిలోని జీడిపల్లి రిజర్వాయర్‌కు చేరుకున్నాయి. శ్రీశైలం జలాశయం నుంచి ఎత్తుపోతుల పథకం ద్వారా హంద్రీనీవా కాలువకు నీళ్లు వదిలిన విషయం తెలిసిందే. ఈ నీరు రాగులపాడుకు చేరడంతో అక్కడి నుంచి మూడు పంపుల ద్వారా మండలంలోని రామసాగరానికి వదిలారు. అక్కడి హెడ్‌రెగ్యులేటర్ నుంచి హంద్రీనీవా కాలువల ద్వారా జీడిపల్లి రిజర్వాయర్‌లో ప్రవేశించాయి. రిజర్వాయర్ పూర్తి సామర్థ్యం నీటి మట్టం 1.68 టీఎంసీలు కాగా ప్రస్తుతం 0.5 టీఎంసీలు ఉన్నట్లు ఎఇ షర్ఫుద్దీన్ తెలిపారు. కృష్ణాజలాలు జీడిపల్లి రిజర్వాయర్‌కు రావడంతో చుట్టుపక్కల గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

కాలువలో పరుగులు తీస్తున్న కృష్ణాజలాలు

ప్రజాశక్తి
www.prajasakti.com

సెమిస్టర్లలో ద్వితీయ భాషలను అమలు చేయాలి

తెలుగుతల్లి విగ్రహం వద్ద అధ్యాపకుల ఆందోళన

ప్రజాశక్తి-అనంతపురం

డిగ్రీలోని ఆరు సెమిస్టర్లలో ద్వితీయ భాషలను అమలు చేయాలని తెలుగు భాషా అధ్యాపకులు డాక్టర్ నగరు రసూల్, సంస్కృత అధ్యాపకులు కాశీ విశ్వేశ్వర్‌శర్మ, డాక్టర్ ఎస్ ఓబిరెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ గురువారం నగరంలోని తెలుగుతల్లి కూడలిలో ఉన్న విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భాషల పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరి సరైనది కాదన్నారు. నేటి సమాజంలో భాషల వల్ల సంస్కృతులు, అలవాట్లు, పద్ధతులు భవిష్యత్ తరాలకి అందుతున్నాయన్నారు. అలాంటి భాషల పట్ల చిన్నచూపు వైఖరి సరైనది కాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి డిగ్రీ ఆరు సెమిస్టర్లలో తెలుగు, ఉర్దూ భాషలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భాషా పండితులు ఆందోళన బాట పట్టక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భాషా పండితులు ఫిరోజ్, రమాదేవి, అరుంధతి, ముత్యాలప్ప, పుణ్యవతి, శ్యాంసుందర్ శాస్త్రి, పఠాన్ రమేష్‌నారాయణ, రామకృష్ణ, సూర్యనారాయణరెడ్డి, రియాజుద్దీన్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

నగరంలోని తెలుగుతల్లి విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న భాషా పండితులు

ఆసుపత్రుల యాజమాన్యాలపై దాడులు సరికాదు

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నాయకులు

ప్రజాశక్తి-అనంతపురం

నిజ నిర్ధారణ లేకుండా ఆసుపత్రులు, యాజమాన్యాలపై దాడులు చేయడం సమంజసం కాదని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మనోరంజన్‌రెడ్డి, అభిషేక్‌రెడ్డి తెలిపారు. గురువారం నగరంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లా నగరంలోని చంద్ర ఆసుపత్రి యాజమాన్యం, వైద్యులు, సిబ్బందిపై చట్ట విరుద్ధంగా దాడులకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖకు విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. కొన్నిచోట్ల వైద్యులు సైతం తప్పు చేసిన సమయాల్లో ఐఎంఏ ఇందులకు తగిన చర్యలు తీసుకోవడంతో పాటు చట్టం దృష్టికి తీసుకెళ్లినట్లు గుర్తు చేశారు. ఇక్కడ కూడా తప్పు జరిగి ఉంటే నిజ నిర్ధారణ తర్వాత ఎలాంటి చర్యలైనా తీసుకోవాలన్నారు. వెంటనే దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైద్యులు రామసుబ్బారావు, శ్రీనాథ్, విజయకుమార్, హేమలత, నిరంజన్‌రెడ్డి, చంద్రమోహన్, శ్రీనివాసులు, ప్రసూన, పవన్‌కుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నాయకులు

ఉచిత బియ్యాన్ని సక్రమంగా పంపిణీ చేయాలి

ప్రజాశక్తి-గుత్తి

రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద లకు అందిస్తున్న ఉచిత రేషన్ బియ్యాన్ని లబ్ధిదారులకు సక్రమంగా పంపిణీ చేయాలని ఎంపిపి జి.విశాలాక్షి, తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా సూచించారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మండల ఆహార సలహా కమిటీ సమావేశం నిర్వహించారు. ముందుగా ఎంపిపి జి.విశాలాక్షిని ఆహార సలహా కమిటీ కో-చైర్‌పర్సన్‌గా ఎంపిక చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రేషన్ దుకాణాల ద్వారా ప్రతి నెల నిత్యావసరాలను కార్డుదారులకు సక్రమంగా పంపిణీ చేయాలన్నారు. అదేవిధంగా పేదలకు ఉచితంగా అందించే ఉచిత రేషన్ బియ్యం అక్రమ రవాణా జరగకుండా నిఘా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఎస్‌డిటి కె.సూర్యనారాయణ, డిటీపిహెచ్.లలిత, మున్సిపల్ మేనేజర్ మురళీధర్, ఇఒఆర్‌డి శివారెడ్డి, ఎంఇఒ మనోహర్, కౌన్సిలర్లు వరదరాజులు, వాల్మీకి శివ, నజీర్, ఎంపిటిసి చిన్న వీరన్న, గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు హుస్సేనప్ప, కె.సురేంద్రరెడ్డి, ఉపాధ్యాయులు శ్రీధర్‌గౌడ్, వైల్డ్‌లైఫ్ కో-ఆర్డినేటర్ బాలాజీ, టిఐ ప్రాజెక్టు మేనేజర్ రమేష్, డీలర్లు కె.నాగరాజు, హరినాథ్ రెడ్డి, దాదు, వలి, తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, నాయకులు

మెడికల్ కళాశాలలో ఘనంగా స్పోర్ట్స్ డే

ప్రజాశక్తి-అనంతపురం

స్థానిక మెడికల్ కళాశాల ఆడిటోరియంలో గురువారం స్పోర్ట్స్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య విద్య సంచాలకులు గంభీర్ రఘునందన్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ ముందు రోజులపాటు నిర్వహించిన కార్యక్రమాల్లో విద్యార్థుల మానసిక పరిపక్వత, నైపుణ్యాన్ని పెంపొందించే దిశగా నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కెఎస్ఎస్ వెంకటేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాళ్లు కెఎల్.సుబ్రమ్మణ్యం, షారోన్‌సోనియా, బి.ఆర్.శ్యాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న వక్తలు

In the court of the IInd Addl.Junior Civil Judge : Ananthapuramu
I.A.No:7/2023, I.A.No:8/2023 in O.S.No:17/2023
Between:
Golla palli Jayalakshmamma and others
...Petitioners/plaintiffs
And
Eediga Ashok Kumar and another
...Respondants/Defendants
Notice to Respondant No:2
R2:Mellamputi Nikhil, S/o Mellamputi Shivashankar Naidu R/at D.No:28/3/399, Sarada Nagar, Ananthapuramu.
పై నెంబరు పిటీషనల్‌లో 2వ రెస్పాండెంట్ అయిన మీ హాజరు నిమిత్తం 04/09/2023వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
డి.శ్యాంసుందర్, కె.మోహన్ రావు
అడ్వకేట్స్, అనంతపురం సెల్:9440258700

In the court of the Prl.DistrictJudge, Ananthapuramu
E.P.No:569/2022 in O.S.No:56/2016
Between:
P.Lakshmi Narayana Reddy **...Petitioner/D.Hr**
And
E.Govinda Reddy S/o Chinna Kullayappa, R/at Narasanayanakunta Village, Anantapuramu Rural Mandal. **...Respondant/J.Dr**
వేలం ప్రకటన
అర్జీదారుడు తన డిక్రీ మొత్తము రాబట్టుకొను నిమిత్తం ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని పై తెలిపిన కోర్టులో వేలమునకు తెచ్చియున్నారు. వేలంలో పాల్గొనదలచినవారు 08/09/2023వ తేది ఉదయం 10:30 గం॥లు పై కోర్టులో హాజరై కోర్టు షరతులకు లోబడి వేలంలో పాల్గొనవచ్చును.
షెడ్యూలు
Property Situated within A.Narayanapuramu Village Polam and Panchayat within SRD of Anantapuramu Rural and RD of Anantapuramu.
Item No:1
Govt.Dry SyNo.1-1. Extent AC:7-10 H.S. 2.875
Item No:2
Govt.Dry Sy.No.1-2, Extent AC:5-70 H.S. 2.310
Item No:3
Govt.Dry Sy.No.57-1,Extent A.C:4-75 H.S. 1.924

Amina Value:	D.Hr Value:
Item No:1 Rs.1.45,00,000/-	Rs.22.00,000/-
Item No:2 Rs.1.10,00.000/-	Rs.21.00,000/-
Item No:3 Rs. 98,00.000/-	Rs.15,00,000/-

(By Order of the Court)
హెచ్.రామసుబ్రమణ్యం,
అడ్వకేటు అనంతపురం

పకడ్బందీగా పంటల నమోదు

జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమామహేశ్వరమ్మ

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులు పకడ్బందీగా ఈక్రాప్, పంటకోత ప్రయోగాలు చేయాలని జిల్లా వ్యవసాయాధికారిణి ఉమామహేశ్వరమ్మ సూచించారు. గురువారం మండలంలోని రోటరీపురంలో రైతు బాలరాజు పొలంలో సాగు చేసిన మొక్కజొన్న, బెండ, అలసంద పంటల నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పంట నమోదు చేసుకోవడం ద్వారా ప్రభుత్వ పథకాలకు అర్హులు అవుతారన్నారు. అంతేగాకుండా ప్రభుత్వం అందించే మద్దతు ధరకు తమ పంటలను విక్రయించుకోవచ్చన్నారు. కావున వచ్చేనెల 15వ తేదీలోపు పంటలు సాగు చేసిన రైతులు తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయధికారి శ్యాంసుందర్‌రెడ్డి, ఉద్యానవన సహాయకుడు జగన్‌మోహన్, రైతులు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం మండలం రోటరీపురంలో ఈక్రాప్ నమోదును పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమామహేశ్వరమ్మ

అనంతపురం : ఖరీఫ్-2023లో పంటకోత ప్రయోగాలను పక్కాగా నిర్వహించాలని అనంతపురం రూరల్ మండల వ్యవసాయ అధికారిణి జె.శశికళ సూచించారు. గురువారం అనంతపురం రూరల్ మండలంలోని నారాయణపురం రైతు భరోసా కేంద్రంలో మండల పరిధిలోని విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లకు పంటకోత ప్రయోగాలపై శిక్షణ ఇచ్చారు. అనంతరం క్షేత్రస్థాయికి వెళ్లి తగిన సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఒ కళ్యాణి, ఎఇఒలు ప్రసాద్, మురళి, అలేఖ్య, రైతు భరోసా కేంద్రాల సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న విడపనకల్లు తహశీల్దార్ ఈరమ్మ, అధికారులు

ఉరవకొండ : 2023 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి పకడ్బందీగా ఈక్రాప్ నమోదు చేయాలని విడపనకల్లు తహశీల్దార్ ఈరమ్మ సూచించారు. గురువారం విడపనకల్ మండల ఐకెపి కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి పెన్నయ్య ఆధ్వర్యంలో విఆర్ఒలు, రైతు భరోసా సిబ్బందికి పంట నమోదు, పంటకోత ప్రయోగాలపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ సెప్టెంబర్ 15వతేదీలోపు పంట నమోదును పూర్తి చేయాలన్నారు. ఈక్రాప్ నమోదు చేయించుకుంటేనే ప్రభుత్వం నుంచి వచ్చే ప్రయోజనాలు రైతులకు వస్తాయన్నారు. లేకుంటే అనర్హులు అవుతారన్నారు. అలాగే పిఎం కిసాన్ పెండింగ్ వివరాలను సేకరించి ఈకేవైసీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, రైతు భరోసా సిబ్బంది పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు

ప్రజాశక్తి-నార్పల

దోమలార్వాల నిర్మూలనకు మండల కేంద్రంలోని మురుగునీటి గుంటల్లో జిల్లా మలేరియా అధికారి ఓబులు ఆధ్వర్యంలో గురువారం గాంబూజియా చేపలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలేరియా, డెంగీ, చికున్ గున్యా, బోధ వ్యాధి, మెదడువాపు, తదితర వ్యాధులను నివారించడానికి మురికి గుంటల్లో గంబుజియ చేపలను వదిలినట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని సబ్ యూనిట్ల పరిధిలో గుర్తించిన అన్నికుంటల్లో గాంబూజియా చేపలను వదలనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం మలేరియా సబ్ యూనిట్ అధికారి మద్దయ్య, సబ్ యూనిట్ సూపర్‌వైజర్లు నూర్‌బాషా, శ్రీధర్‌మూర్తి, నార్పల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్తాఫీసర్ బాలాజీరావు, హెల్త్ సూపర్‌వైజర్ అక్కులప్ప, ఆరోగ్య కార్యకర్తలు రాయుడు, వెంకటేష్, ఎంఎల్‌హెచ్‌పి నందిని, ఎఎన్ఎం శ్రావణి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాలకు రండి అభివృద్ధి చూపిస్తాం..

ప్రజాశక్తి-బెలుగుప్ప

టిడిపి నాయకులు గ్రామాల్లోకి వస్తే వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత చేసిన అభివృద్ధిని చూపుతామని వైసిపి నాయకులు తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైసిపి నాయకులు విరుపాపల్లి మచ్చన్న, అశోక్, తిమ్మారెడ్డి, మండల కన్వీనర్ శ్రీనివాసులు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డి తనయుడు ప్రణయ్‌రెడ్డి దొంగఓట్లు ఎక్కించారని లేనిపోని అభాండాలు వేస్తూ విమర్శించడం తగదన్నారు. అలాగే టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధి, వైసిపి హయాంలో జరిగిన అభివృద్ధిని గ్రామాల్లోకి వస్తే చూపిస్తామని సవాల్ విసిరారు. టిడిపి నాయకులు ఇప్పటికైనా ప్రభుత్వంపై బురదజల్లడం మానుకోవాలని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షులు శివలింగప్ప, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ దుద్దేకుంట రామాంజనేయులు, నాయకులు త్రిలోక్‌నాథ్‌రెడ్డి, మాజీ సర్పంచి రామేశ్వరరెడ్డి, సర్పంచి రమేష్, కరుణాకర్, మాజీ ఎంపీటీసీ గోపాల్, పాతన్న, పురుషోత్తం, రాజు, వెంకటేశులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించాలి

జిల్లా వైద్యాధికారి యుగంధర్

ప్రజాశక్తి-గార్లదిన్నె

విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని జిల్లా వైద్యాధికారి యుగంధర్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 10న చేపట్టిన జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమంలో ఆల్బెండజోల్ మాత్రలను తీసుకున్నారా.. లేదా.. అని ఆరాతీశారు. అలాగే ప్రతి గురువారం ఇచ్చే ఐరన్ ఫోలిక్ మాత్రల నిర్వహణ గురించి పాఠశాల ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక ఇందిరమ్మ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఇందులో భాగంగా కేంద్రంలో గర్భిణులకు అందించే సంపూర్ణ పోషణ కిట్లను పరిశీలించారు. తర్వాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న ప్రసవాలు, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల ప్రగతిపై వైద్యాధికారులతో చర్చించారు. ఆరోగ్య కేంద్రంలో ప్రసవాల సంఖ్యను మరింత పెంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు గౌతమి, దిలీప్‌కుమార్, లోకనాథ్, ఫార్మాసిస్ట్ పవన్‌కుమార్, లాబ్ టెక్నీషియన్ కిరణ్, స్టాఫ్‌నర్స్ అలీమా, సూపర్‌వైజర్ విశ్వనాథ్‌రావు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి యుగంధర్

మహిళ మృతిపై జనసేన ఆందోళన

ప్రజాశక్తి-అనంతపురం

పెద్దాసుపత్రిలో వైద్యం వికటించి ఓ మహిళ మృతిచెందడంతో జనసేన పార్టీ నాయకులు బంధువులతో కలిసి గురువారం సూపరింటెండెంట్ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు బాబురావు, రాజా మాట్లాడుతూ ఇటీవల తాడిపత్రికి చెందిన ఓ మహిళ తాడిపత్రి ప్రభుత్వ వైద్యశాల నుంచి అనంతపురం వైద్యశాలకు ప్రసవ వేదనతో వచ్చింది. అయితే వైద్యం వికటించి గురువారం మృతిచెందిందని ఆరోపంచారు. ఆర్థిక ఇబ్బందులు, వెనుకబాటు కారణంగా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. సర్వజన ఆస్పత్రిలో ఇలాంటి ఘటనలను షరామామూలు అవుతున్నాయన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

వైసిపి బలోపేతానికి కృషి చేయాలి

అనంతపురం : అనంతపురం అసెంబ్లీ నియోజకవర్గంలో వైసీపీ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. ఈమేరకు వైసిపి ఐటీ విభాగం జిల్లా అధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన వై.రాజశేఖర్‌రెడ్డి గురువారం అనంతపురం చేరుకుని ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అనంతపురం జిల్లాకేంద్రం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ఆయా విషయాలను సోషల్ మీడియా వేదికగా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనంతపురం అసెంబ్లీ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ గోళ్ల శ్రావణ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మరింత చేరువవుదాం

మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు

ప్రజాశక్తి-రాయదుర్గం

సిఎం జగన్ అరాచక పాలనపై పార్టీ శ్రేణులు అలుపెరుగని పోరాటం సాగించాలని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. స్థానిక టిడిపి కార్యాలయంలో గురువారం పార్టీ ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశంలో కాలవ మాట్లాడారు. ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే వైసిపి ప్రజాప్రతినిధులు బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. జిల్లాలో వర్షాభావం వల్ల కరువు ఛాయలు అలుముకున్నాయన్నారు. పంటలెండుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. తాజాగా అప్రకటిత విద్యుత్ కోతలు రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయన్నారు. అధిక విద్యుత్ ఛార్జీలతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారన్నారు. ప్రశ్నించే మేధావుల గొంతుకలను నులిమివేసే దిశగా జగన్ సర్కార్ అడుగులు వేస్తోందన్నారు. స్థానిక ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి సహజ వనరులను కొల్లగొట్టి, అక్రమంగా రూ. కోట్లు గడిస్తున్నాడని ఆరోపించారు. నాలుగేళ్ల పాలనలో నియోజకవర్గంలో అభివృద్ధి కంటే కాపు అక్రమ సంపాదనే ఎక్కువ అన్నారు. రాయదుర్గంలో శాంతియుతంగా చేస్తున్న కార్యక్రమాలను "కాపు" పోలీసులను ఉపయోగించి అడ్డుకున్నారన్నారు. అక్రమంగా తనపై ఎన్ని కేసులు పెట్టినా తగ్గే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో రాయదుర్గం ప్రజలు టిడిపిని అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అనంతరం చంద్రయాన్-3 విజయవంతం అయిన సందర్భంగా పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అందులో భాగస్వాములైన శాస్త్రవేత్తలు, ఇతర సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నాగరాజు, మండల కన్వీనర్లు బలరామిరెడ్డి, లాలెప్ప, హనుమంతరెడ్డి, హనుమంతు, గిరి మల్లప్ప, మోహన్‌రెడ్డి, ధనుంజయ, కేశవరెడ్డి, ఆనందరాజు, మారుతి, ఇనాయత్, పురుషోత్తం, సన్నన్న, ఎంపిటిసి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

అకడమిక్ కన్సల్టెంట్ల భర్తీకి నోటిఫికేషన్

అనంతపురం : శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో ఖాళీగా ఉన్న అకడమిక్ కన్సల్టెంట్ల భర్తీకి గురువారం నోటిఫికేషన్ విడుదల చేసినట్లు సైన్స్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.కృష్ణకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. జువాలజీ, కంప్యూటర్ సైన్స్ విభాగాల్లో ఈనెల 26న సాయంత్రం 3.00 గంటలకు ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఎంవి రామచంద్రారెడ్డికి అవార్డు రావడం హర్షణీయం

ప్రజాశక్తి-ఉరవకొండ

సాయిబాబా విద్యాసంస్థల ఛైర్మన్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎంవి రామచంద్రారెడ్డి మారిషస్ దేశ అధ్యక్షుడితో అవార్డు తీసుకోవడం హర్షణీయమని ఉరవకొండ ప్రయివేట్ విద్యాసంస్థల అసోసియేషన్ అధ్యక్షులు రఘురాములు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యాసంస్థల్లో ప్రణాళికాబద్ధమైన బోధన, సిబ్బంది నిర్వహణలో మెరుగైన విధానాలు అమలు చేసినందుకు మారిషస్ ప్రభుత్వం విద్యాశాఖ సహకారంతో ఇంటలిజెన్స్ మైండ్ ట్రస్టు-2023 సంవత్సరానికి ఎక్స్‌లెన్స్ ఇన్ స్కూల్ ఎడ్యుకేషన్ అవార్డును అందజేసినట్లు తెలిపారు.

నేరాలు ఘోరాలు

విద్యుదాఘాతంతో యువ రైతు మృతి

డి.హీరేహాల్ : మండల పరిధిలోని చెర్లోపల్లి గ్రామంలో పొలంలో నీరు కట్టడానికి వెళ్లిన యువ రైతు రవి(26) విద్యుదాఘాతంతో మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు.. మల్లికతి గ్రామానికి చెందిన రవి చెర్లోపల్లి గ్రామ పరిధిలో ఉన్న తన పొలంలో గురువారం తెల్లవారుజామున పొలానికి నీరు కట్టడానికి వెళ్లాడు. ఈ క్రమంలో వాల్వ్ తిప్పడా నికి వెళ్లగా మోటార్‌కు కనెక్షన్ ఇచ్చిన విద్యుత్ తీగ తెగి పడి ఉండడంతో పైపునకు విద్యుత్ సరఫరా అయి షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలిసిన వెంటనే ఎఎస్ఐ రామ్మోహన్ సంఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించి రాయదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అలాగే కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్ఐ తెలిపారు.

విద్యుదాఘాతంతో మృతిచెందిన రవి

చికిత్స పొందుతూ వ్యక్తి...

పుట్లూరు : మండల కేంద్రం సమీపంలోని పెట్రోల్ బంకు వద్ద ఈనెల 14న జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన రామానుజన్‌రెడ్డి చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి గురువారం మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నడుచుకుంటూ వెళ్తున్న రామానుజన్‌రెడ్డిని ఓ కారు ఢీకొన్న విషయం తెలిసిందే. దీంతో వెంటనే తాడిపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించారు. అక్కడి నుంచి కర్నూలుకు తరలించారు. అక్కడ చికిత్స పొందతూ పరిస్థితి విషమించి గురువారం తెల్లవారుజామున మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఆరుగురికి గాయాలు

గుత్తి : కర్నూలు జిల్లా తుగ్గలి మండలం చెరువు తండా శివారులో గుత్తి-పత్తికొండ మార్గంలో గురువారం ఆటో అదుపు తప్పి బోల్తా పడి ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. మరో నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెంకు చెందిన పుల్లమ్మ, శ్రీదేవి, భారతమ్మ, కోటేశ్వరమ్మ, వెంకటరత్నమ్మ, దుర్గాప్రసాద్ గుత్తిలో ఉంటూ కర్నూలు జిల్లా జొన్నగిరి గ్రామం చుట్టూ ఉన్న గ్రామాల్లో ప్లాస్టిక్ వస్తువులు విక్రయిస్తూ జీవనం సాగించేవారు. ఈ క్రమంలో గురువారం వేకువజామున గుత్తి నుంచి ఆటోలో జొన్నగిరికి వెళ్తుండగా చెరువు తండా గ్రామ శివారులో మలుపులో వేగంగా వెళ్తున్న ఆటో అదుపు తప్పి పంటపొలాల్లోకి వెళ్లి బోల్తా పడింది. ప్రమాదంలో ఆటోలో నుంచి ఎగిరిపడి పుల్లమ్మ, శ్రీదేవి తీవ్రంగా గాయపడ్డారు. భారతమ్మ, కోటేశ్వరమ్మ, వెంకటరత్నమ్మ, దుర్గ ప్రసాద్‌కు స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం గుత్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడ్డ పుల్లమ్మ, శ్రీదేవిని మెరుగైన చికిత్స కోసం అనంతపురం సర్వజన ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఘటనపై పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

వృద్ధుడి ఆత్మహత్యాయత్నం

గుత్తి : మండలంలోని బేతాపల్లి గ్రామానికి చెందిన వృద్ధుడు జయరాములు అనారోగ్య సమస్యలతో బాధపడుతూ గురువారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. జయరాములుకొన్ని నెలలుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతుండేవాడు. పలు ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకున్నప్పటికీ వ్యాధి నయం కాలేదు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన జయరాములు తన పొలం వద్దకు వెళ్లి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. అపస్మారకస్థితిలో పడి ఉన్న జయరాములును గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే చికిత్స నిమిత్తం గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్సలకు అనంతపురానికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మాజీ డిప్యూటీ మేయర్ శ్రీరాములు కన్నుమూత

అనంతపురం కార్పొరేషన్ : మాజీ డిప్యూటీ మేయర్ సుంకు శ్రీరాములు (74) గురువారం కన్నుమూశారు. ఈయన 2005 నుంచి 2010 వరకూ డిప్యూటీ మేయర్‌గా పనిచేశారు. ముక్కుసూటి తనంతో వ్యవహరించే ఆయన నగరాభివృద్ధికి తనవంతు కృషి చేశారు. ఆయన మృతి వార్త తెలిసిన వెంటనే పలువురు వివిధ పార్టీలకు చెందిన నేతలు పార్థీవదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అర్బన్ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి, ఆయన సోదరుడు ఎర్రిస్వామిరెడ్డి, కుటుంబ సభ్యులు శ్రీరాములు మృతదేహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు.

తాగునీటి సరఫరాకు అంతరాయం

గుత్తి : మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు కమిషనర్ జి. శ్రీనివాసులు, డిఇఇ ఇంతియాజ్ అలీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వైటిసి ప్రాజెక్టుకు సంబంధించిన వాటర్ పైప్ లైన్లు పామిడి వద్ద ధ్వంసం కావడంతో పైపులు మరమ్మతుల కారణంగా తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు తెలిపారు. మరమ్మతులు పూర్తయిన వెంటనే తాగునీటిని సరఫరా చేస్తామన్నారు.

'రాచపాలెం'కు విమలా స్మారక పురస్కారం



అనంతపురం : ప్రముఖ సాహితీవేత్త విమర్శకులు రాచపాలెం చంద్రశేఖర్‌రెడ్డికి విమలా స్మారక సాహిత్య జీవిత సాఫల్య పురస్కారం వరించింది. ఈ సందర్భంగా పురస్కారం వ్యవస్థాపకులు డాక్టర్ శాంతి నారాయణ ప్రజాశక్తితో మాట్లాడుతూ ఈసారి విమలా శాంతి సాహిత్య జీవిత సాఫల్య పురస్కారాన్ని విమర్శ రంగానికి ఇవ్వాలనుకుని నిర్ణయించి ఈ రంగంలో 75 సంవత్సరాలు పైబడిన రాచపాలెంకు పురస్కారం ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు.

బస్సుయాత్ర పోస్టర్లు విడుదల

పుట్లూరు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టిన బస్సుయాత్రకు సంబంధించిన పోస్టర్లను గురువారం మండల కేంద్రంలో బస్టాండ్‌లో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షులు సి.పెద్దిరాజు, డిహెచ్‌పిఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రమేష్, పెద్దన్న, చేతి వృత్తిదారుల సమైక్య మండల అధ్యక్షులు సి.ఓబులపతి, తదితరులు పాల్గొన్నారు.

చంద్రయాన్-3 విజయోత్సవ ర్యాలీలు

ప్రజాశక్తి-అనంతపురం

ఇస్రో ప్రయోగించిన చంద్రయాన్-3 విజయవంతం కావడంతో అనంతపురం జోన్ శ్రీచైతన్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో నగరంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మిలిటరీ పరేడ్‌ను తలపించే విధంగా విద్యార్థులు వ్యోమగాముల వేషధారణలో అలరించి, రాకెట్ నమూనాలు, భరతమాత వేషధారణలు ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా విద్యాసంస్థల ఏజిఎం సుబ్బారెడ్డి నాసా ఇలాంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు తయారు చేయడంలో అత్యున్నత నైపుణ్యం కలిగి ఉందన్నారు. నాసా శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీచైతన్య పాఠశాలల ప్రిన్సిపాళ్లు, వైస్ ప్రిన్సిపాళ్లు, కోఆర్డినేటర్లు, డీన్లు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

టవర్‌క్లాక్ వద్ద మాట్లాడుతున్న శ్రీచైతన్య పాఠశాల ఏజిఎం సుబ్బారెడ్డి

అనంతపురం కలెక్టరేట్ : చంద్రయాన్-3 విజయవంతం కావడం పట్ల భైరవనగర్‌లోని ప్రతిభా ఈస్మార్ట్ స్కూల్ విద్యార్థులు గురువారం విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు వీరనారప్ప, కొండారెడ్డి, అంజన్‌రెడ్డి, ప్రిన్సిపల్ వాసంతి హాజరై ఇస్రో శాస్త్రవేత్తలకు ధన్యావాదాలు తెలిపారు. దేశం గర్వించేలా చంద్రయాన్-3 విజయవంతం అయిందన్నారు. ఇందుకు కృషి చేసిన శాస్త్రవేత్తలు చరిత్రలో నిలచిపోతారని, భవిష్యత్ తరాలకు ఆదర్శనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న ప్రతిభా ఈస్మార్ట్ పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు

రాయదుర్గం : ఇస్రో ప్రయోగించిన చంద్రయాన్-3 ల్యాండర్ విజయవంతంగా చంద్రునిపై కాలు మోపడం పట్ల రాయదుర్గంలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఇందులో భాగంగా సిపిఎం, సిపిఐ నాయకులు పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లికార్జున, నాగరాజు, సిపిఐ నాయకులు నాగార్జున, కోట్రేష్, ఎఐవైఎఫ్, ఎఐఎస్ఎఫ్ నాయకులు అంజి, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ : భారతదేశం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చంద్రయాన్-3 విజయవంతంపై జైకిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేసు ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్, బాల బాలికల కళాశాలలో గురువారం సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నాగమల్లి ఓబులేసు మాట్లాడుతూ 130 కోట్ల భారతీయులకు గర్వకారణమన్నారు. జాబిల్లి దక్షిణ ధ్రువం మీద మన దేశ త్రివర్ణ పతాకం ఎగరటం భారతీయులమైన మనందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ఒకేషనల్ కోర్సు ప్రసాద్‌రెడ్డి, ఎన్‌సిపి కోఆర్డినేటర్ ఖాదర్, అధ్యాపక బృందం, జై కిసాన్ ఫౌండేషన్ ప్రతినిధి రమేష్, తదితరులు పాల్గొన్నారు.



నాటి చరిత్ర వైభవం

గుత్తికోట నిర్మాణం..!

- కళ్లు చెదిరేంతలా కట్టడాలు
- నేటికీ చెక్కుచెదరని నిర్మాణాలు

వార్త 3లో

ప్రజాశక్తి

తెలుగు దినపత్రిక

ప్రత్యేక అనుబంధం

గుత్తి-గుంతకల్లు

అనంతపురం జిల్లా

8 పేజీలు ఆగస్టు-2023

ప్రజాసేవలో మధుసూదన్‌రెడ్డి

పేజీ 6లో



తాడేపల్లిలోని ప్రజాశక్తి ప్రధాన కార్యాలయం

తెలుగు నేలపై ప్రారంభమైన మొట్టమొదటి దినపత్రిక ప్రజాశక్తి. 1942లో వారపత్రికగా ప్రారంభమై 45లో దినపత్రికగా ఎదిగింది. ఇప్పటికి ప్రజాశక్తి స్వర్ణోత్సవాన్ని కూడా పూర్తి చేసుకుని 78 ఏళ్లుగా పురోగమిస్తోంది. ఈ 78 ఏళ్ల గమనంలో అనేక ఆటుపోట్లను, ఎత్తుపల్లాలనూ అధిగమించింది. 43 ఏళ్ల క్రితం ప్రజాశక్తి దినపత్రికగా పునఃప్రారంభమై నాలుగు దశాబ్దాలు పూర్తి చేసుకుని 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సమయం ఇది. ప్రారంభమైంది మొదలు పాఠకుల ఆదరణ, శ్రేయోభిలాషుల సహకారంతో అప్రతిహతంగా పురోగమిస్తోంది. ప్రజా ఉద్యమంలోనూ, పత్రికా రచనల్లోనూ సవ్యసాచిలా రాణించిన మోటూరు హనుమంతరావు సంపాదకత్వంలో, మహానేత పుచ్చలపల్లి సుందరయ్య దార్శనికతలో 1981 ఆగస్టు 1న విజయవాడ కేంద్రంగా ప్రారంభమైన ప్రజాశక్తి అనతి కాలంలోనే ఉమ్మడి రాష్ట్రంలో 10 కేంద్రాలకు విస్తరించింది. నవ్యాంధ్రప్రదేశ్‌లో నేడు 8 కేంద్రాల నుంచి ప్రచురితమవుతోంది. పత్రికా రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతికను అందుకోవడానికి ప్రయత్నిస్తోంది. రాష్ట్రంలో జరుగుతున్న ప్రజా పోరాటాలకు అక్షరసాయాన్ని అందిస్తూ ప్రత్యామ్నాయ జర్నలిజాన్ని ప్రోత్సహిస్తోంది. ప్రజల సహకారం, సిబ్బంది నిబద్ధత ఆధారంగా ప్రజాశక్తి పయనం మున్ముందుకు సాగుతోంది. రాష్ట్ర విభజన అనంతరం హైదరాబాద్ నుండి విజయవాడకు తరలి వచ్చిన ప్రజాశక్తి ప్రధాన కార్యాలయం కొన్నాళ్లు అద్దెభవనంలో సాగింది. ఇప్పుడు 2020 నవంబరు 6వ తేదీన రాష్ట్ర రాజధాని కేంద్రం తాడేపల్లిలో నిర్మాణం పూర్తి చేసుకున్న సొంత భవనం నుండి కార్యకలాపాలను సాగిస్తూ అప్రతిహతంగా పురోగమిస్తోంది.

ప్రజాశక్తి వారపత్రికగా నడిచింది. వారపత్రిక తేవడానికి అవసరమైనంత మేరకు కంపోజింగ్, ప్రెస్ ఉన్నాయి. దినపత్రికగా తీసుకురావడానికి చాలా సిబ్బంది కావాలి. యంత్రాంగమూ పెరగాలి. మూడు నెలల ముందు సన్నాహాలు మొదలయ్యాయి. సుందరయ్య ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. మోటూరు హనుమంతరావు పత్రికా నిర్వహణ సంబంధమైన ఏర్పాట్లు చూశారు.

ప్రజాశక్తి దినపత్రికగా రాబోతుందన్న వార్త వామపక్ష ప్రగతిశీల వాదులకు ఎంతో ఉత్సాహాన్నిచ్చింది. నాయకుల ద్వారా దాతలు సహాయ సహకారాలు అందజేశారు. పుచ్చలపల్లి సుందరయ్య అధ్యక్షతన నిర్వహించిన సభలో ఎ.ఎం.ఎస్ నంబూద్రిపాద్ పత్రిక తొలి ప్రతిని ఆవిష్కరించారు. ఆ సందర్భంగానే సుందరయ్య... కమ్యూనిస్టులు పత్రికను ఎంత విలువైనవిగా పరిగణిస్తారో వివరించారు. అప్పటివరకూ విశాలాంధ్ర మాత్రమే వామపక్ష దినపత్రికగా వెలువడుతుండేది. కమ్యూనిస్టు పత్రికలంటే అదే నమూనాలో ఊహించేవారు. సాధారణ వార్త ఎంత ముఖ్యమైనదైనా, అంతకంటే పార్టీ సంబంధమైన వార్తకే ప్రథమ ప్రాధాన్యతనివ్వడం, ఉద్యమ సంబంధమైన నాయకుల ప్రకటనలు మొదటిపేజీలో ఇవ్వడం ఇందులో ప్రధానాంశం. అయితే ప్రజాశక్తిని కేవలం వ్యూస్ పేపరుగా కాక న్యూస్ పేపర్‌గా తీసుకురావాలని నాయకత్వం భావించింది. అంటే కేవలం పార్టీ సంబంధిత వార్తలు మాత్రమే కాకుండా, అన్ని రకాలైనవి ఇవ్వాలని నిర్ణయమైంది. ఇదో కొత్త ఒరవడి. అయితే దాన్ని సంపూర్ణం గావించడానికి చాలా కాలం పట్టింది. ప్రజాశక్తి దినపత్రిక పున్ణప్రారంభమైన కొద్ది రోజుల్లోనే కారల్ మార్క్స్ శతజయంతి ఉత్సవాలు వచ్చాయి. అ పైన సిపిఎం జాతీయ మహాసభలు విజయవాడలో అపూర్వంగా జరిగాయి. ఇవన్నీ కూడా పాఠకులకు ఆసక్తికరమైన సందర్భాలు కావడంతో పత్రిక చురుగ్గా నడిచింది. ఆదివారం అనుబంధం విభిన్నంగా ఉందని అభినందనలు వచ్చాయి. పెద్ద యంత్రాంగం లేకున్నా ఉత్సాహవంతులైన యువ పాత్రికేయులే శ్రమపడి రాస్తుండేవారు.

ప్రత్యేకతలు... ప్రతిబంధకాలు

1984లోనే తొలిసారిగా పరిశ్రమల సంచిక, స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేక సంచికలు విడుదలయ్యాయి. ఇవన్నీ పత్రిక స్థాయి పెరిగేందుకు దోహదపడ్డాయి. 1984లో ఇందిరాగాంధీ హత్య జరిగినప్పుడు ప్రజాశక్తి ప్రచురించిన పెద్ద ఫొటో హిందూ దినపత్రిక తర్వాత అత్యుత్తమంగా ఉన్నట్లు ప్రశంసించారు. ఇవన్నీ ఉన్నా న్యూస్ ప్రింట్ వ్యయం, జీతభత్యాలు వగైరాలు పెరగడంతో, పత్రిక నిర్వహణ కష్టంగా మారింది. అడ్వర్‌టైజ్‌మెంట్లు చాలని స్థితి. ఆ దశలో యాజమాన్యం ఆరు పేజీల పత్రికను నాలుగు పేజీలకు తగ్గించాలని నిర్ణయించింది. ఇతర పత్రికల పోటీని తట్టుకోవడమే కష్టంగా ఉన్న తరుణంలో ఉన్న పేజీలను తగ్గించడం, పత్రికల్లో వచ్చే ప్రధాన విషయాలేవీ దెబ్బతినకుండా ముందే తగు ప్రణాళిక తయారైంది. ఏమైనా ప్రజాశక్తి రాజకీయ నిబద్ధత, పాఠకాభిమానం దాన్ని నిలబెట్టాయి.

ఈ కాలమంతటా సాంకేతికం గానూ, సిబ్బంది దృష్ట్యాను ప్రజాశక్తి హంగులు సమకూర్చుకుంటూనే వచ్చింది. ఉన్నంతలో అదనపు ఆకర్షణలు, శీర్షికలను జత చేసింది. అన్నిటికన్నా ముఖ్యంగా రాజకీయ నైశిత్యాన్ని నిలబెట్టడంలో విశేష కృషి చేసింది. రాష్ట్రంలోని రాజకీయ సీనియర్ నాయకుల్లో ఒకరుగా, కమ్యూనిస్టు వ్యాఖ్యాతల్లో అగ్రగణ్యుడుగా పేరెన్నికగన్న మోటూరు సంపాదకీయం దానికి పెద్ద పెట్టుబడి కాగా, ఉత్సాహం, అంకితభావం గల సంపాదకవర్గం, యాజమాన్యం, సిబ్బంది దాన్ని ముందుకు నడిపే సైన్యంగా పనిచేశారు. అప్పటికే రంగంలో ఉన్న పత్రికలకు ధీటుగా అది ముందుకు సాగింది.

1984 ఎన్నికల పోరాటంలో ప్రజాశక్తి ఇచ్చిన సమాచారం, ప్రత్యేక ఫీచరింగ్ నినాదాలు వంటివి అందరినీ ఆకర్షించాయి. 1985లో కారంచేడులో దళితులపై హత్యాకాండ జరిగింది. ఆ వార్తను ముందుగా ఇచ్చిన వాటిలో ప్రజాశక్తి ఒకటి. తర్వాత కూడా ఆ వివరాలను ప్రత్యేక ప్రాధాన్యతతో ఇస్తూ వచ్చింది. 1985 మే 25న సుందరయ్య కన్నుమూశారు. పత్రిక మొదటి పేజీలో ఆయన పెద్ద ఫోటోతో రాసిన లీడ్ పాఠకులను కదిలించింది. లౌకిక పార్టీల ఆధ్వర్యంలో సాగిన ఉద్యమాలకు ఎప్పుడూ ప్రజాశక్తి వాణిలా పని చేస్తూ వచ్చింది. దానితో పాటు పలు శీర్షికల ద్వారా రాజకీయ, సైద్ధాంతిక చైతన్యం పంచిపెట్టింది.

1988 డిసెంబర్‌లో వంగవీటి మోహ నరంగా హత్యానం తరం అల్లర్లు తీవ్ర ఉద్రిక్తతలకు దారితీశాయి. సంయ మనంతో, సమతుల్యతతో వ్యవహరించి వాస్తవాలను వెలికితీసి ప్రచురించింది. 1987 తర్వాత రాజీవ్‌గాంధీ బోఫోర్స్ కుంభకోణం దేశాన్ని కుదిపేసింది. ఆ సమాచారాన్ని తేవడంలో ప్రజాశక్తి ప్రముఖ పాత్ర వహించింది. హిందూ దినపత్రిక సహ సంపాదకునిగా ఉన్న ఎన్.రామ్ బోఫోర్స్ కుంభకోణం తాలూకా కీలక పత్రాలను తమ పత్రికలో ప్రచురించడానికి అప్పటి సంపాదకులు అంగీకరించనందున ఇతర పత్రికల ద్వారా విడుదల చేశారు. తెలుగులో ఆయన ప్రజాశక్తిని ఎంచుకున్నారు. బోఫోర్స్ వార్తల ఫీచరింగ్‌తో వచ్చిన ప్రజాశక్తి మార్కెట్లో పెద్ద సంచలనమైంది. ఆ నేపథ్యంలో 1989లో కేంద్రంలో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం వచ్చింది. రాష్ట్రంలోని తెలుగుదేశం ఓడిపోయి, కాంగ్రెస్ అధికారం చేపట్టడంతో ప్రజాశక్తి రాజకీయ బాధ్యత పెరిగింది. రాజకీయాంశాలతో పాటు పత్రిక ఆదాయాన్ని పెంచే అడ్వర్‌టైజ్‌మెంట్లు, ఇతర యంత్రాంగాన్ని పెంచుకోవడంపై కేంద్రీకరణ పెరిగింది.

ప్రజాశక్తి రజతోత్సవ సభలో పాల్గొన్న అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్, ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి (ఫైల్‌ఫొటో)

1991లో దశమ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్.రామ్ ప్రజాశక్తి సాంకేతిక పద్ధతులను చూసి ఆనందాశ్చర్యాలు వెలిబుచ్చారు. చేతి కంపోజు నుంచి ఒకేసారి పేజినేషన్‌కు వెళ్లారంటే బూర్జువా దశను దాటి సోషలిస్టు దశలోకి ప్రవేశించారన్న మాట అని చమత్కరించారు. సుందరయ్య రాజకీయాలతో పాటు సాంకేతిక అభివృద్ధి గురించి తనతో తరచూ చర్చించేవారని, ప్రజాశక్తిని చూస్తుంటే ఆయన కలలు నిజమైనట్లు అనిపిస్తోందని రామ్ కరతాళధ్వనుల మధ్య అన్నారు. పదో వార్షికోత్సవానికి సోదర పత్రికల సంపాదకులందరూ హాజరై అభినందించారు.

కొత్త పుంతలు

విద్యుచ్ఛక్తి ఉద్యమంతో మొదలెట్టి ప్రజాశక్తి ప్రజా ఉద్యమాలతో, ప్రపంచీకరణ వ్యతిరేక పోరాటాలతో పూర్తిగా మమేకమైంది. పత్రికలో శీర్షికలు పెరుగుదలే కాక మరింత జనరంజకంగా మారాయి. యంత్రాంగం విస్తరించింది. చిరకాలంగా ఉన్న లోగో సహా అనేక మార్పులు జరిగాయి. 2001లో 20వ వార్షికోత్సవంలో తిరుపతి ఎడిషన్ మొదలైంది. ఇక ఆ తర్వాత చకచకా ఎడిషన్లు పెరిగాయి. ఖమ్మం, కర్నూలు, రాజమండ్రి, కరీంనగర్, శ్రీకాకుళం, ఒంగోలు ఎడిషన్లు వచ్చాయి. ఇంతేకాక వందల సంఖ్యలో కంప్యూటర్ కేంద్రాలు వెలిశాయి. జిల్లా సబ్ సెంటర్లు ఏర్పడ్డాయి. 2004 నుంచి జిల్లాల టాబ్లాయిడ్స్ కూడా మొదలయ్యాయి. సిబ్బంది పెరిగారు. పెరిగిన యంత్రాంగం, విస్తరించిన పునాది, మారిన ధృక్పథం ఇవన్నీ కలిసి ప్రజాశక్తిని తెలుగు పత్రికా లోకంలో ఒక విలక్షణ ప్రగతిశీల పత్రికను చేశాయి. ఫలితంగా దాని ప్రతిష్ట, ప్రజాదరణ పెరిగాయి. 1997లో విశాఖ ఎడిషన్ రాష్ట్రంలో మూడో ఎడిషన్‌గా, 2006 నవంబరు 7వ తేదీన శ్రీకాకుళం ఎడిషన్ రాష్ట్రంలో తొమ్మిదో ఎడిషన్‌గా, ఆ తర్వాత ఒంగోలు పది, అనంతపురం 11 ఎడిషన్‌గా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర విభజన అనంతరం నవ్యాంధ్రప్రదేశ్‌లో ప్రజాశక్తి కొనసాగుతోంది. తెలంగాణలో 2015 మార్చి 21 నుంచి 'నవ తెలంగాణ' పత్రికగా రూపాంతరం చెందింది.

మరిన్ని ఎడిషన్లు

1994లో హైదరాబాదు ఎడిషన్ ప్రారంభమైంది. ఆ ప్రతిపాదనకు మొదట చాలా మంది భయపడ్డారు. కానీ అధునాతన సాంకేతిక సదుపాయాలతో సులభంగానే ఎడిషన్ ప్రారంభమైంది. జయప్రదంగా నడిచింది. ఇది తెలుగులో వామపక్ష పత్రికల చరిత్రలో కొత్త అధ్యాయం. తర్వాత కాలంలో ప్రత్యేక సంచికలు మరింత ఎక్కువగా వచ్చాయి. పత్రిక ఎనిమిది పేజీలైంది. శీర్షికలు పెరిగాయి. కంప్యూటర్ కేంద్రాలు పెరిగాయి. 1999లో పత్రిక కేంద్ర కార్యాలయం విజయవాడ నుంచి హైదరాబాద్‌కు మారింది. రాష్ట్ర విభజన అనంతరం హైదరాబాద్ నుంచి విజయవాడకు మారింది. విజయవాడ కేంద్రంగా ప్రజాశక్తి కార్యకలాపాలు కొనసాగుతున్నాయి.

మరో మలుపు

1990 ప్రజాశక్తిలో మరో మలుపు. అందులో ఒకటి కంప్యూటర్ల ప్రవేశం. మరొకటి రంగురంగుల ప్రత్యేక సంచికల ప్రారంభం. అప్పటికే పలు దినపత్రికలు కంప్యూటర్లను ప్రవేశ పెట్టాయి. కాస్త ఆలస్యమైనా సమగ్రంగా ప్రజాశక్తి కంప్యూటరీకరణను చేపట్టింది. ఉద్యమ శ్రేయోభిలాషి కొండయ్య అందుకు దోహదపడ్డారు. 1999 మే 19 నుంచి కంప్యూటర్ మీద తేవాలనుకుంది. సిబ్బంది ఉత్సాహం వల్ల మే 1 నుంచే తేగలిగారు. ఇతర పత్రికలు మ్యాటర్ వరకూ కంప్యూటర్‌పై చేసి, లే అవుట్, పేస్టింగ్ చేసేవి. కానీ ప్రజాశక్తి ఒకేసారి పేజీనేషన్ చేయడం విశేషం. కంప్యూటర్ వ్యవస్థను లోతుగా అధ్యయనం చేసిన సిబ్బంది, బాధ్యులు అనేక నూతన ప్రక్రియలను అన్వేషించారు. ఆ విధంగా పత్రిక కొత్త ఆకర్షణ సంతరించుకోవడానికి దోహదపడ్డారు. 1990లో గోదావరి గైడ్ పేరిట పుష్కరాల ప్రత్యేక సంచిక వచ్చింది. ప్రజాశక్తి ప్రత్యేక సంచికలు ప్రతిష్టాత్మకంగా రావడానికి అది నాంది పలికింది.

గుత్తి కోట... నాటి చరిత్ర.. రాజుల వైభవం.. అనాటి ప్రజల జీవన విధానాన్ని తెలియజేసే అద్భుత కట్టడం. కళ్లు చెదిరి అబ్బురపరిచేలా అక్కడి కట్టాడాలు ఉన్నాయి. రాజుల పాలనను కళ్లుముందు నిలిపేలా కోట కన్పిస్తుంది. అలనాటి రతనాల సీమగా పిలువబడే నేటి రాయలసీమ చరిత్ర ప్రసిద్ధిగాంచినది గుత్తికోట. కర్నూలు, అనంతపురం జిల్లాల సరిహద్దులో గుత్తి పట్టణానికి తూర్పు దిశలో 300 మీటర్ల ఎత్తున కొండలపై నిర్మించిన గుత్తి కోట శతాబ్దాల చరిత్రకు ప్రతీకగా విలసిల్లుతోంది. ఆంధ్రుల పరాక్రమ వైభవానికి, శిల్పుల సౌధ నిర్మాణ కళా కౌశలానికి సాక్షిగా నిలుస్తోంది.



నాటి చరిత్ర వైభవం
గుత్తికోట నిర్మాణం

ప్రభుత్వాలు స్పందిస్తే మరింత ప్రాచుర్యంలోకి...

ఇంతటి ఘన చరిత్ర ఉన్న గుత్తి కోట పరిరక్షణలో ప్రభుత్వాల నిర్లక్ష్యం ఉందనే చెప్పాలి. భావి తరాలకు చరిత్రను అందించాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. అందులోనూ గుత్తికోట లాంటి చరిత్ర కలగిన కోటను నేటి విద్యార్థులకు తెలియజేయాలి. గుత్తి కోట పరిరక్షణకు ఇప్పటి వరకు ప్రభుత్వాలు తీసుకున్న చర్యలు నామమాత్రమే అని చెప్పాలి. ఇక్కడి స్థానికులు, గుత్తికోట పరిరక్షణ కమిటీ నాయకులు మాత్రం సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తున్నారు. అయినా అక్కడి నుంచి పెద్దగా స్పందన రావడం లేదు. ప్రభుత్వాలు మారుతున్నాయి తప్పా గుత్తికోట పరిరక్షణకు పూర్తి స్థాయిలో చర్యలు మాత్రం తీసుకోవడం లేదు. చరిత్ర వైభవాన్ని తెలిపే గుత్తికోటను భవిష్యత్తు తరాలకు అందించే బాధ్యతను ప్రభుత్వాలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

- కళ్లు చెదిరేంతలా కట్టడాలు
- నేటికీ చెక్కుచెదరని నిర్మాణాలు
- ప్రభుత్వం స్పందిస్తే పర్యాటక కేంద్రంగా

ప్రజాశక్తి-గుత్తి

గుత్తి కోట మూడు వైపులా భారీ విస్తీర్ణంలో నిర్మించారు. ప్రారంభంలోనే పెద్ద కందకం ఉన్నట్లు సాక్ష్యంగా కోట ప్రారంభం అవుతుంది. దీన్ని దాటిన తరువాత సింహద్వారం, నగరేశ్వర ఆలయం కూడా చెక్కు చెదరలేదు. రెండవ ద్వారం దాటి పైకి వెళ్లగానే సైనికుల కవాతుకు ఉద్దేశించిన విశాలమైన మైదానం ఉంది. అక్కడే గజశాలలు, అశ్వశాలలు ఉన్నాయి. గుర్రాలు, ఏనుగులు నీరు తాగడానికి పెద్ద బావి ఉంది. మరికొన్ని ద్వారాలు దాటితే రాజోద్యుగుల నివాస గృహాల ఆనవాళ్లు కనిపిస్తాయి. కోటలో హిందూ రాజులు నాట్యశాల గానూ, మహమ్మదీయుల మసీదు గానూ ఉపయోగించే రంగమండపం ఉంది. వాటిలో వర్ణ చిత్రాలు నేటికీ వన్నె తగ్గలేదు. మండపం దాటగానే రాజకీయ సౌందర్యాన్ని పుచ్చుకున్న ఒక మండపం ఉంది. దాన్ని బేగం మహల్ లేదా భోగం మహల్ అంటారు. దాని సమీపంలో మురారిరావుగద్దె, సభా భవనం తదితర భవనాలు ఉన్నాయి. దీన్ని దాటాక ఖిల్లా అనే శిఖరాగ్ర భాగం ఉంది. అక్కడి నుంచి చూస్తే చుట్టూ 50 కిలోమీటర్ల వరకు కనిపిస్తుంది. పద్ధతి ప్రకారం శత్రువులను దెబ్బతీయడానికి అనుగుణంగా కోటను నిర్మించారు. ప్రాకారంపై నుంచి శత్రువులకు కనిపించకుండా దాక్కొని కోట దెబ్బతినకుండా రాళ్ల దొర్లించడానికి వీలుగా నిర్మాణం జరిగింది. దుర్గంలో మంచినీటికి 101 బావులు ఏర్పాటు చేశారు. ఈ దుర్గం నిర్మాణం వైశిష్ట్యాన్ని చూసిన విల్స్ అనే చరిత్రకారుడు క్షామం, మోసం ఇవి రెండూ మాత్రమే దుర్గాన్ని లొంగదీయగలవని తన పుస్తకంలో వాఖ్యానించాడు.

గుత్తికోటలో కోడిగుడ్డు బావి

రంగమండపం..

చరిత్ర ఇలా...

గుత్తికోటకు చరిత్ర ఘనంగానే ఉంది. ఇక్కడ తొలి శాసనాలు కన్నడం, సంస్కృతంలో ఉన్నాయి. అవి 7వ శతాబ్ధం నాటివని అంచనా. ఒక శాసనంలో ఈ కోట పేరు గధగా ఇవ్వబడింది. విజయనగర చక్రవర్తి బుక్కరాయల శాసనంలో గుత్తి కోట దుర్గ రాజముగా కీర్తించబడింది. క్రీస్తు పూర్వం 2005 నుంచి 900 వరకు గుత్తి దుర్గంలో జన నివాసాలు ఉన్నట్లు ఆధారాలు ఉన్నాయి. రాతి యుగం అవశేషాలు కొన్ని తవ్వకాల్లో బయటపడ్డాయి. అలనాటి మనుషులు నివాసం ఉన్న గుహలను బ్రిన్ పూల్ అనే బ్రిటిష్ వ్యక్తి బహిరంగ పరిచాడు. అనాటి పనిముట్లు శిథిలాలు ఉరవకొండ మండలంలోని లత్తవరం, విడపనకల్లు మండలంలోని కరకముక్కల ప్రాంతాల్లో కూడా బయటపడ్డాయి. క్రీ.పూ.260 నుంచి మాత్రం దీని విశేషాలు క్రమ పద్ధతిలో వెలుగులోకి వచ్చాయి.

ఈ ప్రాంతాన్ని క్రీ.పూ.220 నుంచి 200 వరకు శాతవాహనులు పాలించినట్లు తెలుస్తోంది. అనంతరం బాదామి చాళుక్యులు, రాష్ట్రకూటులు, పశ్చిమ గంగమ రాజులు, పశ్చిమ చాళుక్యులు పాలించారు. కాగా కోట గోడను 11, 12వ శతాబ్దంలో చాళుక్యులు నిర్మించినట్లు తెలుస్తోంది. కోటలో కనిపించే సంస్కృత శ్లోకాన్ని బట్టి హరిహర బుక్కరాయలు గుత్తిని రాజధానిగా చేసుకుని పాలించినట్లు తెలుస్తోంది. బుక్కరాయల కాలంలోనే కోట కీర్తని సంతరించుకుందని తెలుస్తోంది. విజయనగర రాజుల హయాంలో కోటతో గొప్ప వెలుగు పొందింది. నరసింహరాయులు హయాం నుంచి వారి స్వాధీనంలో ఉన్నట్లు తెలుస్తోంది. విజయనగర పాలకుల చిహ్నమైన గజలక్ష్మి చిత్రం అన్ని ద్వారాలపై ప్రముఖంగా కనిపిస్తుంది. రాయల మరణానంతరం వారసత్వ తగాదాల వివాదంలో గుత్తి కోటకు చాలా ప్రాముఖ్యత ఏర్పడింది. అప్పాజీగా ప్రసిద్ధుడైన తిమ్మరుసు తన బాల్యాన్ని గుత్తిలో గడిపినట్లు ఆధారాలు ఉన్నాయి. విజయనగర రాజుల వివాదంలో సామ్రాజ్యానికి వారసులైన సదాశివరాయలను మంత్రి శలకం తిమ్మయ్య కుట్రచేసి ఈ కోటలోనే బంధించాడు. తరువాత రామరాయలు గుత్తిపై దండెత్తి వచ్చి సదాశివరాయులను విడిపించాడు.

గుత్తిలోని ఎనుగుల శాల..

విజయనగర సామ్రాజ్య పతనానంతరం బీజాపూర్ నవాబులు పాలించారు. క్రీ.పూ.1650 ప్రాంతంలో నల్గొండ నవాబులు కుతుబ్ షాహి అధికారులైన మీర్ జుంబ్లా అనేక నెలలు ముట్టడి తరువాత కోటను స్వాధీనం చేసుకొన్నారు. అనంతరం ఔరంగజేబు దాడుల్లో గుత్తి మొగలాయిల వశమైంది. క్రీ.పూ.1750 ప్రాంతంలో మరాఠీరాజు గుత్తిని స్వాధీనం చేసుకొన్నాడు. క్రీ.శ 1762లో హైదర్ ఆలీ గుత్తిపై దండెత్తి ఆరు నెలలు ముట్టడి సాగించినా గెలుపొందలేక వెనుదిరిగి మరో దండయాత్రలో స్వాధీనం చేసుకొన్నాడు.

2017 ఆగస్టు 7వ తేదీ ప్రజాశక్తి ఎడిషన్ మొదటి పత్రికను విడుదల చేస్తున్న అప్పటి ప్రజాప్రతినిధులు, అధికారులు, కవులు, ప్రజాశక్తి సిబ్బంది

అనంతలో ప్రజాశక్తి ఎడిషన్

ప్రజాశక్తి దినపత్రిక అభివృద్ధి క్రమంలో భాగంగా 2017 ఆగస్టు 7వ తేదీ అనంతపురం జిల్లాలో ఎడిషన్ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. అంతకు మునుపు కర్నూలు ఎడిషన్ కేంద్రంగా అనంతపురం జిల్లా పేజీలు ముద్రణ అయ్యేవి. జిల్లా పాఠకులకు ప్రజాశక్తిని మరింత చేరువ చేయాలన్న ఉద్దేశంతో ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయాన్ని ప్రారంభించారు. కేవలం రెండు నెలల వ్యవధిలోనే ఎడిషన్ కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. అప్పటి సమాచార శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు, ఎమ్మెల్సీ గేయానంద్, కలెక్టర్ వీరపాండియన్, ఎస్పీ అశోక్‌కుమార్,పాటు పలువురు ప్రజాశక్తి అభిమానులు, పాఠకుల సమక్షంలో ఎడిషన్‌ను ప్రారంభించారు. అప్పటి నుంచి జిల్లాలోనే ప్రజాశక్తి పత్రిక ముద్రణ అవుతూ పాఠకులకు ఉదయాన్నే చేరుతోంది. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో సైతం ఒక్క రోజు కూడా పత్రిక ముద్రణను ఆపకుండా పాఠశాలకు చేరవేసింది.

ప్రజాశక్తి ప్రింటింగ్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న అప్పటి మంత్రి కాలవ శ్రీనివాసులు

సమాజ సేవలో కె.మధుసూదన్‌రెడ్డి

క్రీడాకారులకు క్రీడా సామగ్రి అందజేస్తున్న కె.మధుసూదన్‌రెడ్డి

ఆర్థిక సాయం అందజేస్తున్న కె.మధుసూదన్‌రెడ్డి

ఆర్తులకు అండ.. పేదలకు చేయూత..
ఏడాదిగా గర్భిణులకు భోజన సౌకర్యం
వ్యాధిగ్రస్తులకు ఆర్థిక సాయం
క్రీడాకారులకు ప్రోత్సాహం

ప్రజాశక్తి - గుత్తి

ఆర్తులు ఎవరైనా, అవసరం ఏదైనా, ఆపదలో ఉండి ఆ తలుపు తడితే నేనున్నానంటూ సొంత మనిషిలా అక్కున చేర్చుకుంటారు.. మణికంఠ మెటల్ స్టోన్ క్రషర్స్ అధినేత, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ(వైసిపి) జిల్లా నాయకులు కె. మధుసూదన్‌రెడ్డి. ఈయన గుత్తి పట్టణంలోని అనంతపురం రోడ్డులో నివాసం ఉంటున్నారు. ఆయన ఎవరికి ఏ అవసరం వచ్చిన స్పందిస్తారు. తనకి తోచిన సాయం అందిస్తుంటారు. విస్తృతంగా సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజల మన్ననలు చూరగొంటున్నారు. సేవే లక్ష్యంగా వివిధ కార్యక్రమాలతో ముందుకు సాగుతున్నారు. ప్రజల కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటూ అనేక మందిని ఆదుకుంటున్నారు. క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తున్నారు. క్రీడల నిర్వాహణకు ఆర్థిక సాయం అందిస్తున్నారు. గ్రామీణ క్రీడాకారుల్లో నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు సొంత ఖర్చుతో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు. ఆలయాల అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తున్నారు. పేదింటి ఆడపడుచుల వివాహాలకు సహాయం చేస్తున్నారు. దేవాలయాల నిర్మాణాలకు ఆర్థిక సాయంతో పాటు కంకర(మెటీరియల్) కూడా ఇస్తున్నారు. వ్యాధిగ్రస్తులకు వైద్య ఖర్చులకు సాయం చేస్తూ అండగా నిలుస్తున్నారు. ప్రమాదాల్లో గాయపడ్డ వారికి చేయుతనిస్తున్నారు. వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతూ దాతృత్వం చాటుకుంటున్నారు. పట్టణంలోని చెర్లోపల్లి కాలనీకి చెందిన భవన నిర్మాణ కార్మికుడు క్యాన్సర్‌కు గురి కాగా వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం అందజేశారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులకూ ఆర్థిక సాయం చేశారు. ప్రమాదాలు, వివిధ కారణలతో చనిపోయిన పేద కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచారు. రాతిదూలం పోటీల నిర్వాహణకు తన వంతు సాయం చేశారు. గుంతకల్లు మండల పరిధిలోని నాగసముద్రం, పామిడి మండలంలోని రామరాజుపల్లి, పెద్దవడుగూరు, తొండపాడు గ్రామాల్లో జరిగిన రాతి దూలం లాగుడు పోటీల విజేతలకు నగదు, బహుమతులు అందజేశారు. వన్నేదొడ్డిలోని శివాలయం, నరసింహస్వామి ఆలయాల నిర్మాణం కోసం రూ. లక్ష విరాళం ఇచ్చారు. గుత్తి పట్టణంలోని తాడిపత్రి రోడ్డులో యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీకృష్ణుని దేవాలయం, గార్లదిన్నెలోని అయ్యప్పస్వామి దేవాలయం, పెద్దవడుగూరులోని షిరిడీ సాయి ఆలయం, కొజ్జేపల్లి, ఉబిచెర్ల, బేతాపల్లి గ్రామాల్లో నిర్వహిస్తున్న ఆలయాల నిర్మాణానికి అవసరమైన లక్షలాది రుపాయలు విలువ చేసే మెటీరియల్(కంకర) ను ఉచితంగా సరఫరా చేస్తున్నారు. వినాయక చవితి సందర్భంగా ఉత్సవ విగ్రహాలను పలు ప్రాంతాలకు చెందిన వారికి ఉచితంగా అందజేశారు. ముస్లింల పవిత్ర మాసమైన రంజాన్ నెలలో ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేస్తారు. ప్రభుత్వాసుపత్రికి ప్రతి శుక్రవారం వైద్య పరీక్షలకు వచ్చే గర్భిణులకు మధ్యాహ్న భోజనం ఉచితంగా అందిస్తున్నారు. ఏడాదిగా మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో గర్భిణులకు భోజన సౌకర్యం కల్పిస్తున్నారు. రెండేళ్ల క్రితం ఎంఎస్ జూనియర్ కళాశాలలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఆ శిబిరంలో దాదాపు 140 బ్యాగుల రక్తాన్ని సేకరించి ఆర్‌డిటి సంస్థకు అందజేసి ఆ సంస్థ నిర్వాహకుల మన్ననలు పొందారు. పట్టణంలోని క్రీడా మైదానాల్లో సొంతంగా క్రికెట్ టోర్నమెంట్లు నిర్వహించారు. ఫుట్‌బాల్ క్రీడాకారులకు క్రీడా సామగ్రిని ఉచితంగా పంపిణీ చేశారు. పట్టణ శివారులో ఉన్న జడ్.వీరారెడ్డి(సిపిఎం) కాలనీ చుట్టూ ముళ్ల పొదలు, పిచ్చిమొక్కలు ఉండంతో సొంత ఖర్చులతో జెసిబి ద్వారా శుభ్రం చేయించారు. ఇలా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అన్ని వర్గాల ప్రజల ఆదరాభిమానాలు చూరగొంటున్నారు.



గర్భిణులకు ఉచితంగా భోజనం వడ్డిస్తున్న కె.మధుసూదన్‌రెడ్డి

పేద విద్యార్థికి ఆర్థిక సాయం అందజేస్తున్న కె.మధుసూదన్‌రెడ్డి

రాయలసీమ ప్రజల్లో చెరగని ముద్ర.. థామస్ మన్రో

పాలన ఆదర్శప్రాయం
రైత్వారీ విధానంతో రెవెన్యూలో మార్పు
భారత సంస్కృతి పట్ల భక్తి, గౌరవం
పాలనా సౌలభ్యం కోసం తెలుగు నేర్చుకున్న వైనం

గుత్తిలోని మన్రో సమాధి

ప్రజాశక్తి- గుత్తి

సున్నితమైన రాయలసీమ సమస్యలను మాటతో కాక సేవతో పరిష్కారం చేసి చూపిన అతికొద్దిమందిలో సర్ థామస్ మన్రో ఒకరు. పరాయి పాలకుడైనా సీమ ప్రజల నిజ జీవన ప్రవంతిలో మమేకమై ఉదార స్వభావం చాటుకున్నారు. 19వ శతాబ్దం తొలి దశలో నాటి కృష్ణదేవరాయలు కీర్తిని గుర్తుచేశారు. సీమకు ఒక రూపు కూర్చి వ్యథలు తీర్చే ప్రయత్నంలో సీమ ఒడిలోనే పరమపదించారు. ప్రజా సేవకు ఎల్లలు, హద్దులు లేవని నిరూపించిన పరిపాలనాదక్షుడు సర్ థామస్ మన్రో. 18, 19 శతాబ్దాల్లో బ్రిటిష్ కంపెనీ పరిపాలనా బాధ్యతలు నిర్వర్తించడానికి భారతదేశానికి వచ్చిన వారిలో మన్రో పేరెన్నిక గన్నవాడు. రాయలసీమ ప్రజల బాగోగుల కోసం అంకిత భావంతో సేవలందించి ఆదర్శ పురుషుడయ్యారు. ప్రజలకు ఎంతో ఆత్మీయతతో మహోన్నతమైన సేవలందించి తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్మరణీయులుగా సజీవంగా నిలిచిపోయారు. 1807వ సంవత్సరంలో దత్త మండలాలకు ప్రిన్సిపల్ కలెక్టర్‌గా వచ్చిన మన్రో రాయలసీమలో చెల్లాచెదురుగా ఉన్న తెలుగు ప్రాంతాలను 4 జిల్లాలుగా ఏర్పాటు చేసి వాటిని విభజించి రాయలసీమ స్వరూపాన్ని తీర్చిదిద్దారు. ఆయన కార్యాలయం ఆనాడు అనంతపురంలో ఉండేది. దత్త మండలాలను 37 తాలూకాలుగా విభజించారు. బళ్లారి, కోడికొండ, సిద్దవటంలలో ఉన్న కలెక్టర్ కార్యాలయాలను పునర్వ్యవస్థీకరించి కోడికొండను బళ్లారి జిల్లాలో కలిపి సిద్దవటంలో ఉన్న కార్యాలయాన్ని కడపకు మార్చి, కడప జిల్లాగా రూపొందించారు. అనంతపురం, ధర్మవరం, పెనుకొండ, మడకశిర, హిందూపురం సబ్ డివిజన్లను బళ్లారి ప్రాంతం నుంచి విడదీసి అనంతపురంలో ఏర్పాటు చేశారు. అప్పటికే పెద్ద జిల్లాగా ఉన్న కడప జిల్లా నుంచి కంభం, దూపాడు, కోవెలకుంట్ల ప్రాంతాలను విడదీసి కర్నూలు జిల్లాగా మార్చారు. కడప జిల్లా నుంచి వాయలపాడు, మదనపల్లెతో పాటు ఉత్తర ఆర్కాట్‌లోని మరికొన్ని ప్రాంతాలను కలిపి చిత్తూరు జిల్లాగా ఏర్పాటు చేశారు.

సర్ థామస్ మన్రో ఫైల్ ఫొటో

జమిందారీ వ్యవస్థను రద్దు చేసి రైతులకు ఉపయోగకరంగా రైత్వారీ పద్ధతిని ఆయన తన రెవెన్యూ విధానంగా రూపొందించారు. ఇది మన్రో విధానంగా చరిత్ర ప్రసిద్ధికెక్కింది. పంట కాలువలు, బావుల నిర్మాణానికి హితోధికంగా ప్రభుత్వ ధన సహాయాన్ని అందించారు. బీడు పడ్డ చెరువుల్లో పూడిక తీత పనులు చేపట్టారు. గండ్లు పడ్డ చెరువులకు మరమ్మతులు చేయించారు. అతను ఏ గ్రామనికి వెళ్లినా ఆ గ్రామ ప్రజలతో మొక్కలు నాటించి వనాలను పెంచమనేవారు. అందుకు ఆయన పారితోషికాలు కూడా ప్రకటించేవారు. ఈయన కలెక్టర్‌గా ఉన్నప్పుడు రాయలసీమలోని ప్రజలు కరువు కాటకాలతో తల్లడిల్లి పోతుంటే వారి బాధను చూడలేక ఉన్నతాధికారుల అనుమతి కోసం నిరీక్షించక అన్ని చర్యలూ తీసుకున్నారు. సీమలో అస్తవ్యస్తంగా ఉన్న న్యాయ వ్యవస్థతో పాటు పోలీసు యంత్రాంగాన్ని కట్టుదిట్టం చేసి సక్రమ పద్ధతిలో పెట్టారు. జిల్లా, తాలూకా ప్రాంతాల్లో పాఠశాలలు ఏర్పాటు చేశారు. భారత సంస్కృతి పట్ల ఎనలేని భక్తి, గౌరవం ఉండేవి. తెలుగు వారితో సన్నిహిత సంబంధాలు పెంపొందించుకున్న ఆయన తెలుగు రాయడం, చదవడం, మాట్లాడడం నేర్చుకున్నారు. తెలుగు జిల్లాలో పని చేసే ప్రతి బ్రిటీష్ అధికారి తెలుగు భాషని ఖచ్చితంగా నేర్చుకోవాలి అనే నిబంధన పెట్టారు. ఫలితంగా ప్రజలు తమ బాధలు ఏమి చెబుతున్నారనే విషయం అధికారులకు, అధికారులు ఏం మాట్లాడుతున్నారనే విషయం ప్రజలకు అర్థమయ్యేది. తద్వారా సమస్యలు త్వరగా పరిష్కారమయ్యేవి. పరాయి దేశీయుడైన మన్రో రాయలసీమ రైతుల, ప్రజల కష్టాలను చూచి ఆ కష్టాలు తానే అనుభవిస్తున్నట్లు నిత్యం చలించిపోయేవారు. ఆయన కింది అధికారులు, మన్రోపై ఈర్ష చెంది మన్రో అధికార దుర్వినియోగానికి పాల్పడ్డాడని బ్రిటీష్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న రాయలసీమ వాసులు బ్రిటీష్ ఉన్నతాధికారుల చర్య పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మన్రో నిర్మింపజేసిన గృహం ఒకటి నేటికీ గుత్తి పట్టణంలో ఉంది. ఆయన అధికారిక పర్యటనకు వచ్చిన ప్రతిసారీ అధికారులతో చర్చలు జరిపేవారు. ప్రస్తుతం ఆ విడిది గృహాన్నే మన్రో సత్రంగా పిలుస్తున్నారు. ఇది కూడా కొంత వరకూ శిథిలావస్థకు చేరుకుంది. మహోన్నతమైన వ్యక్తి అయిన సర్ థామస్ మన్రో కర్నూలు జిల్లా పత్తికొండ ప్రాంతంలో పర్యటిస్తున్నప్పుడు "కలరా" వ్యాధి సోకి బాధపడుతూ, తిరుగు ప్రయాణంలో గుత్తి పట్టణానికి రాగా 1827 జూలై 6వ తేదీ గుత్తిలోనే తుది శ్వాస విడిచారు. మరుసటి రోజు అనగా 7వ తేదీ మన్రో పార్థివ దేహాన్ని గుత్తి కోట సమీపంలో సమాధి చేశారు. దీన్ని పునరుద్ధరించక పోవడం వల్ల సగభాగం శిథిలమైపోయింది. అతని సమాధి వద్దనే ఆ కాలంలో మరణించిన ఆంగ్లేయుల ఉద్యోగుల సమాధులు కూడా ఉన్నాయి. పురావస్తు శాఖ వారు వాటిని స్వాధీనం చేసుకున్నారే కాని మన్రో సమాధిని పునరుద్ధరించలేకపోయారు. రాయలసీమ ప్రజలకు ఎనలేని సేవలు అందించిన మన్రో స్మృతికి చిహ్నంగా సమాధిని పునరుద్ధరించాలి. ఆయన సేవలు అందరికీ ఆదర్శ ప్రాయం కావాలి. ఆయన పాలన నేటి పాలకులకు గురుబోధ కావాలి.

గుత్తిలోని మన్రో సత్రం

అత్యుత్తమ విద్యా ప్రమాణాలకు కేరాఫ్ "గేట్స్"

పేద విద్యార్థులకు అందుబాటులో ఇంజినీరింగ్ విద్య

న్యాక్‌తో అత్యుత్తమ శ్రేణి సాధించిన ఏకైక సంస్థ

సౌత్ ఇండియాలోనే తొలిసారిగా సౌర విద్యుత్‌తో కళాశాల నిర్వహణ

బిల్ గేట్స్ స్ఫూర్తితో ఇనిస్టిట్యూట్ స్థాపన

ప్రజాశక్తి-గుత్తి

తీవ్ర వర్షాభావ పరిస్థితలు, కరువు కాటకాలకు నిలయమైన రాయలసీమలోని అనంతపురం జిల్లాలో విద్యార్థులు చదువు కొనసాగాలంటే వ్యయ ప్రయాసాలతో కూడుకున్నది. ఇక ఇంజినీరింగ్ విద్య అయితే పేద విద్యార్థులకు ఆర్థిక భారమనే చెప్పాలి. ఈ తరుణంలో బిల్ గేట్స్ స్ఫూర్తితో నిరుపేద విద్యార్థులను ఆదుకునేందుకు ముందుకొచ్చారు ఎన్ఆర్ఐ గజ్జల రఘునాథరెడ్డి. పేద విద్యార్థులకు అత్యుత్తమ విద్యా ప్రమాణాలతో అతితక్కువ ఫీజులతో ఇంజినీరింగ్ విద్యనందిం చడమే లక్ష్యంగా ఇంజినీరింగ్ కళాశాలను స్థాపించారు. విద్యార్థుల కోసం అనేక సౌకర్యాలు కల్పించి స్కిల్స్ డెవలప్‌మెంట్‌కు పాటుపడ్డారు. కళాశాలలో చదివిన విద్యార్థులు అధిక శాతం స్వదేశం, విదేశాల్లో మల్టీ నేషనల్ కంపెనీల్లో ఉద్యోగాలు చేస్తూ స్థిరపడ్డారు. ఆ కళాశాలే "గేట్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ". కడప జిల్లా జమ్మలమడుగు మండల పరిధిలోని పాల్తూరు గ్రామానికి చెందిన గజ్జల రామిరెడ్డి కుమారుడు గజ్జల రఘునాథరెడ్డి అనంతపురం జిల్లా గుత్తి పట్టణ శివారులోని 44వ జాతీయ రహదారి పక్కన 25.5 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో 2001 మార్చి నెలలో గేట్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(గేట్స్ ఇంజినీరింగ్ కళాశాల)ను ఏర్పాటు చేశారు. జెఎన్‌టియూ (అనంతపురం) అనుబంధంగా రఘునాథరెడ్డి మామ వికె.సుధీర్‌రెడ్డి కరస్పాండెంట్‌గా ఈ కళాశాలను ప్రారంభించారు. ఈసిఈ, సిఎస్‌సి, ఐటీ కోర్సుల్లో 120 మంది విద్యార్థులతో ప్రారంభమైన కళాశాలలో ప్రస్తుతం 2,300 మంది విద్యార్థినీ, విద్యార్థులు వివిధ కోర్సుల్లో విద్యనభ్యసిస్తున్నారు. ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, సివిల్ ఇంజినీరింగ్, మెకానికల్ ఇంజినీరింగ్‌తో పాటు ఎం.టెక్, ఎంబిఎ కోర్సుల్లో విద్యార్థులు చదువుతున్నారు. ఆహ్లాదకరమైన కళాశాలలో విశాలవంతమైన బోధన తరగతి గదులు ఉన్నాయి. ప్రతి తరగతి గదికి ప్రొజెక్టర్ ను ఏర్పాటు చేశారు. అత్యాధునిక ప్రయోగశాల అందుబాటులో ఉంది. 8 జిబి ర్యామ్‌తో కలిగిన కంప్యూటర్లు కలవు. కళాశాలలోని విద్యార్థులకు తగినంత మంది ప్రొఫెసర్లు(ఆచార్యులు), అసిస్టెంట్ ప్రొపెసర్లు, బోధనేతర సిబ్బంది ఉన్నారు. కళాశాల ఆవరణలో సువిశాల క్రీడా మైదానం ఉంది. 24 బస్సులతో విద్యార్థులకు సౌకర్యం కల్పించారు. అబ్బాయిలు, అమ్మా యిలకు వేర్వేరు కళాశాల వసతి గృహాలు ఉన్నాయి. రాష్ట్ర నలుమూలల నుంచి విద్యార్థులు కళాశాలకు విద్యనభ్యసించడానికి వస్తున్నారు. దక్షిణ భారత దేశంలోనే ప్రప్రథమంగా సోలార్ విద్యుత్తుతో కళాశాల నడుస్తోంది. విద్యార్థుల్లో సామాజిక సేవ నింపేందుకు ఎన్ఎస్ఎస్ యూనిట్‌ను ఏర్పాటు చేశారు. ఆన్‌లైన్ కాంపిటీషన్‌ను తరచూ ఏర్పాటు చేస్తుంటారు. నూతన సాంకేతిక పరిజ్ఞానం కోసం అమెరికాలోని అట్లాంటిక్ ఫ్లోరిడా యునివర్సిటీతో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఆన్‌లైన్ జర్నల్స్ ద్వారా విదేశీ ప్రొఫెసర్లతో విద్యార్థులకు బోధన జరుగుతోంది. నూతన అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. ఆస్ట్రేలియా విలేజ్ ఎనర్జీ మైనింగ్ కంపెనీతో ఇంటర్న్‌షిప్ ఒప్పందం కుదుర్చుకున్నారు. కర్నూలు జిల్లాలోని పగిడిరాయిలో ఏర్పాటు చేసిన ప్రాజెక్ట్‌లో మైక్రో గ్రిడ్ టెక్నాలజీలో విద్యార్థులు అనుభవం సాధిస్తున్నారు. అటల్ ఇంక్యుబేషన్, ఎపి స్కిల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్‌తో యాజమాన్యం ఒప్పందం కుదుర్చుకుంది. విద్యార్థులు అభివృద్ధి చెందడానికి ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అంతర్జాతీయ విశ్వవిద్యాలయాల ఒప్పందాల ద్వారా విద్యార్థులకు విద్యా నైపుణ్యంలో శిక్షణ ఇస్తున్నారు. ఏటా 10 మంది పేద విద్యార్థులకు ఉచితంగా విద్యనందిస్తున్నారు. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీతో భవిష్యత్తులో విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు దక్కించుకునేందుకు కళాశాల యజమాన్యం దోహదపడుతోంది. కళాశాల యాజమాన్యం ద్వారా పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. చదువు పూర్తయిన అనంతరం పలువురు గేట్స్ విద్యార్థులు అమెరికా, జర్మనీ, దుబాయి, ఇండియాలోని బెంగళూరు, హైదరాబాద్, చెన్నై, పూణె, నాగపూర్, తదితర మహా నగరాల్లోని మల్టీ నేషనల్ కంపెనీల్లో ఉద్యోగాలు చేస్తూ స్థిర పడ్డారు.

వికె సుధీర్ రెడ్డి(లేట్)

విద్యాసంస్థ ఏర్పాటుతో ఆత్మ సంతృప్తి

బిల్ గేట్స్ స్ఫూర్తితో కళాశాలను స్థాపించాం. ప్రస్తుతం ప్రపంచం అంతా సాంకేతిక పరంగా ఉన్న సమయంలో అడ్వా న్స్ టెక్నాలజీని విద్యార్థుల్లో పెంపొందిస్తున్నాం. ఎన్ఆర్ఐ అయిన తాను అమెరికాలో ఉండాల్సి ఉండగా పేద విద్యార్థుల కోసం ఇక్కడే స్థిరపడ్డా. తమ విద్యార్థులు అమెరికాలో ఉద్యోగాలు సంపాదించి తమ ఇంటి పక్కలోనే నివాసం ఉండడం ఆనందంగా ఉంది.

- గజ్జల రఘునాథరెడ్డి, ఎన్ఆర్ఐ, కళాశాల వ్యవస్థాపకులు, మేనేజింగ్ డైరెక్టర్.

విద్యా నైపుణ్యంపై శిక్షణ

నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునేలా విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాం. విద్యా నైపుణ్యంపై విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నాం. ఎన్ఎస్ఎస్ యూనిట్‌ను ఏర్పాటు చేశాం. కళాశాల ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.

- వికె శ్రీవాణి, డైరెక్టర్

ప్రణాళికాబద్ధంగా విద్యా బోధన

విద్యార్థుల్లో కష్టపడే మనస్థత్వం పెంపొందిస్తున్నాం. భవిష్యత్తులో ఉద్యోగావకాశాలు కల్పించుకునేలా దృష్టి సారిస్తున్నాం. కమ్యునికేషన్స్, టెక్నికల్ స్కిల్స్‌పై అవగాహన కల్పిస్తున్నాం. ప్రణాళికాబద్ధంగా విద్యాబోధన చేస్తున్నాం. స్పష్టమైన అవగాహన కలిగేలా చేస్తున్నాం.

- వికె పద్మావతమ్మ , కరస్పాండెంట్.

క్రమశిక్షణతో కూడిన విద్యాభ్యాసం

భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు కల్పించుకునేలా బోధనను కొనసాగిస్తున్నాం. విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్నాం. తల్లితండ్రులతో ఎల్లప్పుడు అందుబాటులో ఉంటాం. అంతర్జాతీయవిశ్వవిద్యాలయాలతో ఒప్పందం కుదుర్చుకుని విద్యార్థుళ అభివృద్ధికోసం పాటు పడుతున్నాం.

సురయ, ప్రిన్సిపాల్

బ్రిటీష్‌పాలనపై తిరగబడ్డ కెరటం

గూళ్యపాళెం హంపన్న

మహిళలకు రక్షణ కోసం ప్రాణార్పణ.. గుత్తిలో స్మారక స్థూపం

ప్రజాశక్తి-గుత్తి

బ్రిటీష్ పాలనలో అనాడు ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతుండేవారు. మహిళలపై అరాచకాలు, అకృత్యాలు ఎక్కువగానే ఉండేవి. ఈ క్రమంలో 1893వ సంవత్సరం అక్టోబర్ 4న బ్రిటీష్ సిపాయిల దండు ఒకటి బళ్లారి నుంచి సికింద్రాబాదుకు వెళ్తూ గుంతకల్లులో విడిది చేసింది. ప్రస్తుతం ఎంతో పెద్ద పట్టణంగా పేరు పొందిన గుంతకల్లు ఆనాడు చిన్న కుగ్రామం. ఆరోజుల్లో బ్రిటీష్ మిలిటరీదండు విడిది చేసిందంటే మహిళలు ఇళ్లు వదిలి బయటికి వెళ్లేందుకు సాహసించేవారు కాదు. ప్రాణభీతితో భయపడేవారు. ఇలా గుంతకల్లులో విడిది చేసిన సైన్యంలోని ఇద్దరు సిపాయిలు సాయంత్రం గ్రామ శివారులో షికారుకు బయల్దేరారు. ఆ సమయంలో జొన్న చేనులో గడ్డి కోసుకుంటున్న ఇద్దరు మహిళలు వారి కంటబడ్డారు. ఆ ఇద్దరిని శారీరకంగా అనభవించాలనే కోరిక ఆ సిపాయిల్లో కలిగింది. సిపాయిలు మహిళల వద్దకు రావడం గమనించిన వారు తమ మానాన్ని రక్షించుకోవాలనే తపనతో అక్కడి నుంచి పరుగు తీశారు. సిపాయిలు వారిని వదలక వెంబడించారు. అదే సమయంలో రైల్వేగేట్ కీపర్‌గా ఉన్న గూళ్యపాళెం హంపన్న ఆర్థనాదాలతో పరిగెడుతున్న మహిళలను చూశాడు. హంపన్న వెంటనే వారివద్దకు వెళ్లి తన గదిలోకి వెళ్లమని చెప్పాడు. అనంతరం హంపన్న సిపాయిలకు అడ్డుగా నిలిచాడు. అడ్డు తొగలమని సిపాయిలు హంపన్నకు అర్థం కాని భాషలో ఆదేశించారు. ఈ హెచ్చరికలకు ఆయన బెదరలేదు. తన మాతృదేశపు మహిళల మానాన్ని కాపాడేందుకు వారితో కయ్యానికి సిద్ధమై పోరాడారు. ఆగ్రహించిన ఆంగ్లేయ సిపాయిలు హంపన్నను అక్కడికక్కడే తుపాకితో కాల్చి నేలకూల్చారు. తుపాకి పేలుడు శబ్ధం విన్న రైల్వే పోలీసులు అక్కడికి పరుగులు తీశారు. వారి రాకతో సిపాయిలు పారిపోయారు. తుపాకీ గుళ్లకు నేలకొరిగిన హంపన్నను ప్రాణాలతో బతికించాలని గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

స్వాతంత్ర్య సంగ్రామంలో ఎందరో మహనీయులు పోరాటం చేశారు. నాటి బ్రిటీష్ పాలనను వ్యతిరేకిస్తూ దేశ ప్రజల ధన, మాన ప్రాణాల కోసం వీరోచిత పోరాటం సాగించారు. అందులో అనేక మంది ప్రాణాలనొడ్డారు. ఇలాంటి కోవకు చెందిన పోరాటవీరుడే గుత్తికి చెందిన గూళ్యలపాళెం హంపన్న. మహిళల రక్షణ కోసం బ్రిటీష్ సిపాయిలను ఎదిరించి తిరగబడ్డ కెరటం హంపన్న. సిపాయిల కామదాహానికి బలైపోతున్న మహిళల శీలాన్ని కాపాడెందుకు ఎదురునిలిచి సిపాయిల తుపాకీకి బలయ్యాడు. వీర హంపన్న ప్రాణత్యాగానికి ప్రతీకగా బ్రిటీష్ ప్రభుత్వం గుత్తి పట్టణంలో సర్ థామస్ మన్రో సత్రం ఎదురుగా హంపన్న సమాధితో పాటు ఒక స్మారక స్తూపాన్ని నిర్మించింది.

గుత్తిలో స్మారకస్థూపం

హంపన్న ధైర్య, సాహసాలు అనాటి ప్రజల్లో చైతన్యం నింపాయి. బ్రిటీష్‌లకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాల్లో హంపన్న స్ఫూర్తి అయ్యాడు. ఆయన వీరత్వానికి గుర్తుగా గుత్తిలో ఒక స్థూపం నిర్మించారు. ఆ స్థూపం దిగువ భాగాన "యూరోపియన్ సిపాయాయిల బారినుంచి ఇద్దరు మహిళలను రక్షించబోయి సిపాయిల తుపాకీ గుళ్లకు బలైన హంపన్న పార్థివదేహం ఇక్కడ పాతి ఉంది. ఇతను మరణించి యూరోపియన్, హిందూ దేశస్తుల మెప్పు పొందాడు" అని ఆంగ్ల భాషలో రాసి ఉంది. బ్రిటీష్ పాలకులు గుత్తి దుర్గాన్ని సందర్శించినప్పుడల్లా హంపన్న స్మారక స్థూపానికి ఘనంగా రాజ లాంఛనాలతో నివాలులు అర్పించే వారని చరిత్ర చెబుతోంది.

మరుగునపడుతున్న చరిత్ర

నేటి యువతకు గూళ్యపాళెం హంపన్న అంటే ఎవరో బహుశా తెలియకపోవచ్చు. ఇలాంటి వీరున్ని భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. అలాంటి పోరాట యోధుని పట్ల నేటి ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నానే చెప్పాలి. హంపన్న వర్థంతి, జయంతి రోజుల్లో కూడా స్థూపం వద్ద నివాళులు అర్పించడానికి అధికారులు, పాలకులు ముందుకు రాని పరిస్థితి కన్పిస్తోంది. 30 ఏళ్ల క్రితం ప్రాథమిక స్థాయి విద్యారులకు హంపన్న వీరగాథ పాఠ్యాంశంగా ఉండేది. అనంతరం పాఠ్యాంశాన్ని ప్రభుత్వం తొలగించింది. గుత్తి హంపన్న స్థూపం ఉన్న స్థలం కూడా ఆక్రమణలతో కుచించుకుపోయింది. ఆ క్రమణలపై ప్రజా సంఘాలు ఆందోళనలు చేయడంతో పోలీసులు, రెవెన్యూ అధికారులు స్పందించి ఆక్రమణల నడుమ ఉన్న స్థూపాన్ని గుర్తించారు. స్థానికులతో కలిసి ఆక్రమణలు తొలగించి ప్రహరీ గోడను నిర్మించి సుందరంగా తీర్చిదిద్దారు. ఇది మినహా పాలకులు ఎవరూ దీనిని పట్టించుకున్న దాఖలాలు లేవు. భావి తరాలకు హంపన్న త్యాగాన్ని తెలియజేసేందుకు ఉన్న స్థూపాన్ని మరింత అభివృద్ధి చేసి, పర్యాటకంగా తీర్చిదిద్దాలని స్థానికులు కోరుతున్నారు.

గుత్తిలోని గూళ్యలపాళెం హంపన్న స్థూపం

ప్రజాశక్తి 43 వ
వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం ప్రజల పక్షం అన్న నినాదంతో అనునిత్యం వార్తలను ప్రచురిస్తున్న ప్రజాశక్తి దినపత్రిక 43వ వార్షికోత్సవం సందర్భంగా మా హార్థిక శుభాకాంక్షలు
ఎ. సూర్యనారాయణ రెడ్డి
వైసిపి సీనియర్ నాకులు
ఊటకల్లు (గ్రా), గుత్తి మండలం
ఎ. లహరి
సర్పంచ్ ఊటకల్లు (గ్రా), గుత్తి మం.

శ్రీదేవి, సూపర్‌వైజర్, గుంతకల్లు
బి. పుష్పవతి సూపర్‌వైజర్, గుంతకల్లు
ప్రజాశక్తి 43వ
వార్షికోత్సవ శుభాకాంక్షలు
గౌ॥ గౌతమి
కలెక్టర్,అనంతపురం
గౌ॥ బి. శ్రీదేవి
ఐసీడీఎస్ పీడీ
గౌ॥ ఎన్. డిల్లీశ్వరి
సీడీపీవో, గుత్తి
ఏ. నాగమణి
ఏసీడీపీవో, గుత్తి
అక్షరమే ఆయుధంగా ప్రజాసమస్యలపై అక్షరపోరాటం చేస్తూ.. ప్రజాభిప్రాయాలను ప్రచురిస్తున్న ప్రజాశక్తి దినపత్రికకు, యాజమాన్యానికి, విలేకరులకు, సిబ్బంది హృదయపూర్వక శుభాకాంక్షలు.
43వ వార్షికోత్సవం
అంగన్వాడీ టీచర్లు మరియు హెల్పర్లు, గుంతకల్లు

ప్రజాశక్తికి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అక్షరమే ఆయుధంగా ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజా అభిప్రాయాలను ప్రచురిస్తూ 42 వసంతాలు పూర్తి చేసుకొని 43వ వసంతంలోకి అడుగు పెడుతున్న శుభసందర్భంగా ప్రజాశక్తి యాజమాన్యానికి, సిబ్బందికి ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు
మీ.
ఆర్.గురుమస్తాన్, సర్పంచ్
సర్పంచుల ఫోరం మండల ఉపాధ్యక్షులు, కొత్తపేట గ్రామం, గుత్తి మండలం

ప్రతి అక్షరం - ప్రజల పక్షం
ప్రజాశక్తి దినపత్రిక
43 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
జె.రవీంద్ర
ఆర్.డి.ఓ.
గుంతకల్లు
43 వ వార్షికోత్సవం
అనునిత్యం ప్రజా, కార్మిక మరియు ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ప్రజాశక్తి దినపత్రికకు ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు
బి.రాము
తహసీల్దారు, గుంతకల్లు
తహసీల్దారు కార్యాలయసిబ్బంది
గుంతకల్లు, అనంతపురం జిల్లా

ప్రజాశక్తి
43 YEARS ANNIVERSARY
వార్షికోత్సవ శుభాకాంక్షలు
అక్షరమే ఆయుధంగా ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజా అభిప్రాయాలను ప్రచురిస్తూ 42 వసంతాలు పూర్తి చేసుకొని 43 వ వసంతంలోకి అడుగుపెడుతున్న శుభసందర్భంగా ప్రజాశక్తి యాజమాన్యానికి, సిబ్బందికి ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు
మీ..
ఎ. వెంకటేష్
చెర్లోపల్లి గ్రామం,
సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు,
గుత్తి మండలం.

ప్రజాశక్తి 43 వ
వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రీ వై. వెంకటరామిరెడ్డి గారు
శాసనసభ్యులు
గుంతకల్లు
శ్రీ వి. రాజశేఖర్ గారు
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
ఎ.పి.ఎస్.పి.డి.సి.ఎల్., గుత్తి
శ్రీ మేఘరాజ్ గారు
డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
ఎ.పి.ఎస్.పి.డి.సి., గుత్తి
శ్రీ ఎం. శ్రీకుమార్ గారు
అసిస్టెంట్ ఇంజనీర్
ఎ.పి.ఎస్.పి.డి.సి.ఎల్, గుత్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం అన్న నినాధముతో అనునిత్యం బడుగు, బలహీనవర్గాల గొంతుకుగా నిలుస్తున్న ప్రజాశక్తి దినపత్రికకు 43వ వార్షికోత్సవం శుభాకాంక్షలు మరియు జిల్లా అభివృద్ధికి, పేదల సంక్షేమానికి అనునిత్యం అవిశ్రాంతంగా శ్రమిస్తున్న జిల్లా అధికారులకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు.
గుంతకల్లు నియోజకవర్గ అభివృద్ధి, పేద ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడుతున్న
ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి గారికి,
ఏపీఎస్పీడీసీఎల్ అధికారులకు, సిబ్బందికి మా హార్థిక శుభాకాంక్షలు
సి. బాలరాజు
ట్రాన్స్‌కో కాంట్రాక్టర్, గుత్తి.

అక్షరమే ఆయుధంగా ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజా అభిప్రాయాలను ప్రచురిస్తూ... 42 వసంతాలు పూర్తిచేసుకొని 43వ వసంతంలోకి అడుగుడుతున్న సందర్భంగా ప్రజాశక్తి యాజమాన్యానికి, సిబ్బందికి ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవం

చిన్నం వెంకటేషులు
12వ వార్డు వైకాపా కౌన్సిలర్, గుంతకల్లు

చిన్నం యల్లప్ప
12వ వార్డు వైకాపా ఇంఛార్జి, గుంతకల్లు

ప్రతి అక్షరం - ప్రజల పక్షం
ప్రజాశక్తి దినపత్రిక
43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

పత్రిక రంగంలో ప్రజాశక్తి విశిష్టపాత్ర పోషిస్తుంది... ప్రజాశక్తి దినపత్రిక అనేక రంగాల్లో ఉన్న లోటుపాట్లను ఎత్తిచూపుతూ నిరంతరం సమాజ అభివృద్ధికి పాటుపడుతూ ప్రజల మద్దతుతో నడవడం అభినందనీయం....

వెంకటరమణప్ప
ఎంపీడీవో, గుంతకల్లు.
కార్యాలయ సిబ్బంది

ప్రజాశక్తి కి 43 వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రజల సమస్యలను నిరంతరం పరిష్కరిస్తూ, ప్రజల శ్రేయస్సు కొరకు పాటుపడుతున్న ప్రజాశక్తి 42వ వసంతంలోకి అడుగిడుతున్న సందర్భంగా ప్రజాశక్తి యాజమాన్యం, సిబ్బందికి ఇవే మా హార్థిక శుభాకాంక్షలు

కె. సురేంద్ర రెడ్డి
ప్రొప్రైటర్

Indane

M/s Sudarshan Indane
Sy.No.577/C, 7th ward,
H.No. 7/1516/B, Tadipatri Road, Gooty,
Anantapur Dist. - 515 401,
Ph: 08552-252544.

ప్రజాశక్తి కి 43 వార్షికోత్సవ శుభాకాంక్షలు

అక్షరమే ఆయుధంగా ప్రజా సమస్యలపై పోరాడుతూ..
ప్రజా అభిప్రాయాలను ప్రచురిస్తున్న ప్రజాశక్తి దినపత్రికకు,
యాజమాన్యానికి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

కొల్లె మల్లికార్జున
స్టోర్ డీలర్, వన్నెదొడ్డి గ్రామం.

వి. బలరాముడు
స్టోర్ డీలర్, గాజులపల్లి

నంద్యాల రామచంద్ర
స్టోర్ డీలర్, టి. కొత్తపల్లి

గుత్తి మండలం

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రతి అక్షరం ప్రజల పక్షం అన్న నినాధముతో అనునిత్యం బడుగు, బలహీనవర్గాల గొంతుకుగా నిలుస్తున్న ప్రజాశక్తి దినపత్రికకు 43వ వార్షికోత్సవం శుభాకాంక్షలు మరియు జిల్లా అభివృద్ధికి, పేదల సంక్షేమానికి అనునిత్యం అవిశ్రాంతంగా శ్రమిస్తున్న జిల్లా అధికారులకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు.

శుభాకాంక్షలతో..
మీ.. **గుత్తి మండల ప్రజలు**

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రతి అక్షరం - ప్రజల పక్షం
ప్రజాశక్తి 43వ
1981-2023
వార్షికోత్సవం

గుంతకల్లు పట్టణ ప్రజలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు, నాయకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, శ్రావణమాసం మరియు వినాయక చవితి శుభాకాంక్షలు. దినదినాభివృద్ధి చెందుతూ ప్రజల పక్షాన అక్షర సమరం సాగిస్తున్న ప్రజాశక్తి దినపత్రిక 43వ వార్షికోత్సవం సందర్భంగా మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ.. శుభాకాంక్షలు..

ప్రజాశక్తి శ్రేయోభిలాషులు, గుంతకల్లు

ప్రజాశక్తి కి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తూ దినదినాభివృద్ధి చెందుతున్న ప్రజాశక్తి దినపత్రికకు యాజమాన్యానికి, పాఠకులకు, అభిమానులకు ఇదే మా హార్థిక శుభాకాంక్షలు.

43

శ్రేయోభిలాషి, గుత్తి

ప్రజాశక్తి 43 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రతి అక్షరం ప్రజల పక్షం అన్న నినాదంతో అను నిత్యం సామాన్యుల గొంతుకగా నిలుస్తున్న ప్రజాశక్తి దినపత్రికకు 43 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు. మున్ముందు మరింత అభివృద్ధి చెందాలని కోరుకుంటూ..

43

జెన్నె కుల్లాయి బాబు
అదనపు కార్యదర్శి
ఎ.పి. పెన్షనర్ల అసోసియేషన్, గుత్తి

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

43

ఎల్లప్పుడు ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేస్తూ.. ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యలను పరిష్కరిస్తున్న ప్రజాశక్తి దినపత్రిక 42 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తిచేసుకొని 43వ సంవత్సరంలోకి అడుగెడుతున్న శుభసందర్భంగా పత్రికా యాజమాన్యానికి, సిబ్బందికి శుభాకాంక్షలు

పి. భరత్ కుమార్, సర్పంచ్
ఎంగన్నపల్లి గ్రామం, గుత్తి మండలం.

ప్రతి అక్షరం ప్రజలపక్షరం నినాదంతో ప్రజా సమస్యల పరిష్కారానికి అక్షరమే అయుధంగా పోరాటం చేస్తూ.. 42 వసంతాలు పూర్తి చేసుకొని 43వ వసంతంలోకి జరుపుకుంటున్న ప్రజాశక్తి దినపత్రికకు ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు

ఉమా మహేశ్వరమ్మ
వ్యవసాయ శాఖ జె.డి., అనంతపురము

ప్రతి అక్షరం - ప్రజల పక్షం
ప్రజాశక్తి దినపత్రిక
43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

కె.స్వాతి
మండల వ్యవసాయాధికారిణి
గుంతకల్లు

వ్యవసాయశాఖ కార్యాలయ సిబ్బంది, గుంతకల్లు.

అక్షరమే ఆయుధంగా అనునిత్యం ప్రజా సమస్యలను ప్రచురిస్తూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ... 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న ప్రజాశక్తి దినపత్రికకు శుభాకాంక్షలు

ఐ.నరసింహారెడ్డి
హౌసింగ్ పిడి, అనంతపురం

వెంకటేశ్వర్లు
హౌసింగ్ డిఈ, గుంతకల్లు

ప్రజాశక్తి 43
వార్షికోత్సవ శుభాకాంక్షలు

మారుతి
హౌసింగ్ ఏఈ,
గుంతకల్లు అర్బన్

కార్యాలయ సిబ్బంది, గుంతకల్లు.

ప్రజాశక్తి శుభాకాంక్షలు

43 వ వార్షికోత్సవ

ప్రతి అక్షరం ప్రజల పక్షం అన్న నినాదంతో అను నిత్యం సామాన్యుల గొంతుకగా నిలుస్తున్న ప్రజాశక్తి దినపత్రికకు 43 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు. మున్ముందు మరింత అభివృద్ధి చెందాలని కోరుకుంటూ..

శ్రేయోభిలాషులు
గుత్తి మండలం

అక్షరమే ఆయుధంగా అనునిత్యం ప్రజా సమస్యలను ప్రచురిస్తూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ... 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న ప్రజాశక్తి దినపత్రికకు శుభాకాంక్షలు

43వ వార్షికోత్సవం

పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ
డిజిటల్ విద్యాబోధన

- సైన్స్‌ఫెర్‌లో గత మూడేళ్లుగా రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థినులు
- క్రీడల్లో రాష్ట్రస్థాయిలో రాణించిన ఇరువురు విద్యార్థినులు.
- విద్యాలయంలో ఒకేషనల్ విద్యతోపాటు టైలరింగ్, కుట్లు అల్లికలపై శిక్షణ

ప్రిన్సిపాల్ & టీచింగ్ స్టాఫ్

KASTURBAGANDHI BALIKAVIDYALAYA
GOOTY(M)

కస్తూరిబా బాలికల విద్యాయం, గుత్తి.

ప్రజాశక్తి కి 43 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

- రక్షణ కోసం వంటగ్యాస్ వినియోగదారులు సురక్ష రబ్బర్ ట్యూబ్ పైపునే ఉపయోగించండి.
- ప్రతి 5 ఏళ్ళకు ఒకసారి తప్పనిసరిగా రబ్బర్ ట్యూబ్ పైపును మార్చండి
- ప్లాస్టిక్ పైపులు వాడరాదు. వాటి వాడకం ప్రమాదకరం.

42 వసంతాలు పూర్తి చేసుకొని 43వ వసంతంలోకి అడుగుపెడుతున్న ప్రజాశక్తి దినపత్రికకు, యాజమాన్యానికి, సిబ్బందికి, పాఠకులకు హార్థిక శుభాకాంక్షలు

శ్రీ సత్యదేవ భారత్ గ్యాస్ ఎంటర్ ప్రైజెస్

LOOKING FOR A QUICK & EASY GAS BOOKING ?
WhatsApp
"Book" or "1" & Send to
1800224344

డి. పద్మజ, B.Sc., B.Ed.,
ప్రొప్రైటర్:
శ్రీ సత్యదేవ భారత్ గ్యాస్ ఎంటర్ ప్రైజెస్
సుందరయ్య కాలనీ, ఆర్.ఎస్.గుత్తి

43వ వార్షికోత్సవం

అక్షరమే ఆయుధంగా ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజా అభిప్రాయాలను ప్రచురిస్తూ... 42 వసంతాలు పూర్తిచేసుకొని 43వ వసంతంలోకి అడుగుడుతున్న సందర్భంగా ప్రజాశక్తి యాజమాన్యానికి, సిబ్బందికి ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు

బి. సుంకప్ప
పట్టణ వైసీపీ అధ్యక్షుడు, గుంతకల్లు.

బి. అరుణకుమారి
8వ వార్డు కౌన్సిలర్, గుంతకల్లు.